# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 19, నవంబర్ 2023 16 పేజీలు


## పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ఉండేలా చూడాలి



2లో...

## రామగుండంలో వేడెక్కుతున్న రాజకీయం

పది రోజుల ముందే నేనంటే నేనంటున్న కాంగ్రెస్ - బిఆర్ఎస్ పార్టీలు

చౌరస్తాలో వినూత్నంగా టివిల ప్రచారం

ఇప్పుడిప్పుడే ప్రచారం చేస్తున్న ఇతర పార్టీలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో రాజకీయ పార్టీల ప్రచారాలు వేడెక్కిస్తున్నాయి. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో నాయకులు వారి వారి ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నారు. ఎన్నికల నామినేషన్ల ఘట్టం ముగిసి నామినేషన్ల ఉపసంహరణ కూడా అయిపోయాక బరిలో 23 మంది అభ్యర్థులు ఉన్నారు. ఇందులో అధికార బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఉమ్మడి రాష్ట్ర మాజీ శాప్ చైర్మన్ రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ప్రధానంగా పోటీ పడుతున్నారు. ఈ ఇద్దరు అభ్యర్థులు కూడా దాదాపుగా ఒక సంవత్సర కాలం నుంచి రోజు వారి వారి కార్యక్రమాల పేరుతో వీరి రాజకీయ ప్రచారాలు సాగుతున్నాయి.



2 లో..

## ప్రజల కోసం పోరాడితే కేసిఆర్ ఇచ్చిన గిఫ్ట్ 74 కేసులు

సమస్యలపై పోరాడి జైలుకు పోయిన చరిత్ర నాది

ఓటుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు బుద్ధి చెప్పండి

ఎంపీ బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థికి భూకబ్జాలు తప్పా ఎం తెలుసు? కరీంనగర్ నియోజకవర్గంపైన అవగాహనే లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అభ్యర్థితో పాటు బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ ఏ ఒక్కరోజైనా కరీంనగర్ ప్రజల కోసం పోరాటాలు చేశారా? ఏన్నడైనా జైలుకు పోయారా? అంటూ ప్రశ్నించారు. ఎన్నికల్లో భాగంగా శనివారం కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు.

2 లో..

## జిల్లాలో కొత్తగా 25వేల మంది ఓటర్లుగా నమోదు

- 651 లొకేషన్‌లలో 1338 పోలింగ్ కేంద్రాలు
- జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి



**కరీంనగర్ ప్రభాతవార్త:** అక్టోబర్ 4న జారీ చేసిన ఓటరు జాబితా నుంచి నవంబర్ 6వ తేదీ వరకు జరిగిన ఎలక్ట్రోరోల్ ద్వారా నూతనంగా జిల్లాలో 25వేల మంది ఓటర్లు కొత్తగా నమోదైనట్లు జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి తెలిపారు.

9లో...

## లెక్కింపు కేంద్రంలో ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శనివారం నూకపల్లి లోని డా.వీఆర్‌కే కళాశాలను అదనపు కలెక్టర్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.

2లో...

## ఈవిఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గోదాం నెంబర్ 3లోని ఈవిఎం గోదాంను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ శనివారం అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి పరిశీలించారు.

2 లో..



# రామగుండంలో వేడెక్కుతున్న రాజకీయం






మొదటి పేజీ తురువాయి..

ఇరు పార్టీల అధిష్టానం నుంచి వారికి ఈ సారి కూడా పార్టీ టిక్కెట్ వస్తుందన్న నమ్మకంతో వీరిద్దరూ కూడా నియోజకవర్గంలో ఏదో విధంగా పార్టీ కార్యక్రమాలు వీరి ప్రచారానికి ఉపయోగించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో వీరిద్దరూ అనుకున్నట్లుగానే కొన్ని చోటా మోటా సమస్యలు వచ్చిన ఆ పార్టీల అధిష్టానం బిఆర్ఎస్ పార్టీ కోరుకంటి చందర్, కాంగ్రెస్ పార్టీ రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు టికెట్లు కేటాయించారు. టికెట్ల కేటాయింపుల తరువాత ఇక వీరద్దరూ స్పీడ్ విపరీతంగా పెరిగింది. కారు ఎంత స్పీడెక్కిన చేతిలోనే స్టీరింగ్ ఉంటుందన్న రీతిలో ఇద్దరికిద్దరు పోటా పోటీగా ఎన్నికల ప్రచారం కూడా అదే స్థాయిలో పెంచుతున్నారు. ఇదే క్రమంలో ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో కూడా వీరిద్దరూ నువ్వా... నేనా అనే స్థాయిలో ప్రచారం సాగడం గమనార్హం. మరి ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుంచి నేటి వరకు ప్రతి రోజూ ఉదయం ఏడు గంటలకు సింగరేణి బొగ్గు గనులపై గేట్ మీటింగ్‌లు, కార్మికులను స్వయంగా కలిసి మాట్లాడటం ఇలా ఉదయం నుంచి రాత్రి పొద్దు పోయే వరకు వీరి ప్రచారం సభలు, సమావేశాలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయి.


**పెరిగిన టెక్నాలజీ టెలివిజన్, ఆడియో, వీడియోల ప్రదర్శనలు...** వాస్తవానికి రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ ఎలా ఉన్నప్పటికీ గోదావరిఖని చౌరస్తాలో మాత్రం ప్రతి రోజు ఉదయం ఆరు గంటలకే రంగు రంగుల పెద్ద పెద్ద బొమ్మలు ప్రదర్శనలతో ప్రచారం ప్రజలను విపరీతంగా ఆకర్షిస్తుంది. ఈ ప్రచారం అభ్యర్థులు ఎవ్వరూ కూడా ఇంటింటికి వెళ్లాల్సిన పని లేకుండా ప్రచారం జరుగుతుంది. సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అయితే తాను గెలిచిన తరువాత జరిగిన అభివృద్ధి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను రంగు రంగుల బొమ్మల ద్వారా చూపిస్తుంది ప్రచారం. అలాగే అభ్యర్థుల ప్రచారం తన ప్రసంగం కళ్లకు కట్టినట్లుగా చూపించే ప్రయత్నం జరుగుతుంది. ఇక ప్రత్యర్థిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూడా తన ప్రచారాన్ని అధికార పార్టీతో తీసిపోకుండా అన్ని సభలు, సమావేశాలు, ఆయా సమావేశాలలో జాతీయ స్థాయి నాయకుల మాటలు ఆయా సభలకు హాజరైన నాయకుల ప్రసంగాలు ముందు జరిగినట్లు చిత్రీకరణ చేయడం ఒక కళగా చెప్పవచ్చు. ఇతర రాజకీయ పార్టీల నాయకులు కూడా వారి వారి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తుండగా, మరో మహిళా అభ్యర్థి పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి ఈసారి భాజాపా అభ్యర్థిగా బరిలోకి దిగారు. మరో జాతీయ పార్టీ అయిన బిఎస్‌పి అభ్యర్థి అంబటి నరేష్, తెలంగాణ లేబర్ పార్టీ నుంచి గొర్రె రమేష్ పోటీలో ఉన్నారు. మరికొంత మంది స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ పడుతున్నారు.

# ప్రజల కోసం పోరాడితే కేసీఆర్ ఇచ్చిన గిఫ్ట్ 74 కేసులు

మొదటి పేజీ తురువాయి..



తాను నిరంతరం ప్రజల కోసం పోరాడానని, నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజల పక్షాన పోరాడి జైలుకు వెళ్లానని సంజయ్ చెప్పారు. తాను ప్రజల కోసం కొట్లాడితే, తనకు కేసీఆర్ ఇచ్చిన గిఫ్ట్ 74 కేసులని వాక్యనించారు. ప్రజల కోసం తన కుటుంబాన్ని కూడా పక్కకుపెట్టి పోరాడానని, ఏనాడూ భార్య పిల్లలకు పూర్తి సమయం కేటాయించలేదని చెప్పారు. ప్రజల కోసం, ధర్మం కోసం పోరాడేవారిని గెలిపించకపోతే, ఇకపై పేదల పక్షాన పోరాడేవాళ్లు వెనుకంజ వేసే ప్రమాదముందన్నారు. కరీంనగర్‌లో శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనలో భాగంగా 10 ఏళ్లలలో ఏం చేసిండో చెప్పిండా? ఏమీ లేదు అని విమర్శించారు. నాకు మతపిచ్చి అన్నాడు అని, ఒకసారేమో నా తల ఆరు ముక్కలు చేస్తనంటడనీ ఇవ్వని ప్రజలు గమనించి బుద్ధి చెప్పాలన్నారు. పేదలకు రేషన్ కార్డులిచ్చినా తలనరుకు, పేదలకు ఇండ్లు కకట్టించి ఇవ్వా నా తలల నరుక్కుంటా అని అన్నారు. నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇవ్వు నా తల నరుక్కుంటా తెలిపారు. పోనీ పంట నష్ట పరిహారం, కౌలు రైతులకు రైతు బంధు ఇవ్వు అని కేసీఆర్‌ను ఉద్దేశించి మాట్లాడారు. 10 ఏళ్లలో నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం ఇవ్వని కేసీఆర్, తన కుటుంబంలో మాత్రం అందరికీ పదవులిచ్చుకున్నడనీ విమర్శించారు. మనవడికి వయసు లేదు కాఈన, అతనికి కూడా పదవి ఇచ్చే వాళ్ళు అని ఎదేవా చేశారు. ప్రజలు కేసీఆర్ పాలనపట్ల విసిగిపోయరాని, డిసెంబర్ 4 నుండి కేసీఆర్ మాజీ సీఎం కాబోతున్నడని తెలిపారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థికి కరీంనగర్ నియోజకవర్గం గురించి ఏమీ తెల్వదనీ, ఆయనకు పేదలకు ఏం చేయాలో, కరీంనగర్‌ను అభివృద్ధి ఎట్లా చేయాలో తేల్వదన్నారు. తెలిసిందల్లా ఒకటే భూకబ్జాలు చేయడమేనని, ఉన్నవన్నీ కబ్జా కేసులే అని ఆరోపించారు. గంగుల కమలాకర్, పురుమళ్ల శ్రీనివాస్ ఎన్నడైనా మీకోసం కొట్లాడి జైలుకు పోయారా? అని అడిగారు. మీకోసం కొట్లాడుతుంటే ప్రత్యర్థులు ఎవరు ఎప్పుడు ఎం చేస్తారో తెల్వని పరిస్థితి నాది అని పాతబస్తీలో సభ పెడితే నా భార్యాపిల్లలను చంపుతామని బెదిరించారనీ ఆరోపించారు. ప్రజల కోసం ఎంతకైనా తెగించాలని నా కుటుంబాన్ని పక్కనపెట్టి సభ పెట్టిన అని తెలిపారు. ప్రజల కోసం పోరాడుతున్న నా మీద 74 కేసులున్నయ్, అవన్నీ ఎవరి కోసం? మీ కోసం కొట్లాడిన, పేదల సమస్యలపైన, నిరుద్యోగులు, రైతులు, మహిళలు, విద్యార్థుల కోసం కొట్లాడితే కేసీఆర్ ఇచ్చిన గిఫ్ట్ 74 కేసులు అని చెప్పారు. ఒక్కసారి ఆలోచించండి ఎంపీగా పార్లమెంట్ నియోజకవర్గానికి రూ. 8వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చానని తెలిపారు. కరీంనగర్ నుంచి జగిత్యాల, కరీంనగర్ నుంచి వరంగల్ జాతీయ రహదారి నిర్మాణం కోసం నిధులు తెచ్చిన అని స్పష్టం చచేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీకి నిధులు తెచ్చామని, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి నిధులన్నీ కేంద్రానివేనని స్పష్టం చేశారు.





## పోలింగ్ కేంద్రాల్లో
# కనీస వసతులు ఉండేలా చూడాలి



మొదటి పేజీ తురువాయి..

**- ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి**
**- జిల్లాలోని తహసీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్**

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 18, ప్రభాతవార్త:** సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని 547 పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కనీస వసతులు ఉండేలా చూడాలని అధికారులను జిల్లా ఎన్నికల సంఘం, కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నంచి అన్ని మండలాల తహసీల్దార్‌లతో పోలింగ్ కేంద్రాల్లో వసతులు, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, హోం ఓటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు సమాచార స్లిప్పులను నిర్ధేశిత గడువులోగా పంపిణీ చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని పెర్కొన్నారు. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల పరిధిలో 547 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఈ నెల 30న నిర్వహించే పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు వీలుగా ఈ పోలింగ్ కేంద్రాల్లో కనీసం వసతులు ఉండేలా చూడాలని తహసీల్దార్‌లను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో స్వయంగా తహసీల్దార్‌లు పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని తెలిపారు. రోజువారి షెడ్యూల్ ప్రకారం ఓటరు సమాచార స్లిప్‌ల పంపిణీ ప్రిక్రియ చేపట్టాలని నిర్ధేశిత గడుడులోగా పంపిణీ పూర్తి చేయలన్నారు. ఏ ఒక్కరికి మిస్ కాకుండ ప్రతి ఒక్కరికి ఓటరు సమాచార స్లిప్‌లు అందేలా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 21 నుంచిఆ 25 వరకు 80 సంవత్సరాలు పైబడిన వృద్దులు, 40 శాతంపైన వైకల్యం ఉండి హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు కేంద్ర ఎన్నికల సంఘం హోం ఓటింగ్ సదుపాయాన్ని కల్పించిందన్నారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నిర్దేశిత బృందాలు హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్ళి నిబందనల మేరకు ఓటు హక్కుకు అవకాశం కల్పించాలని చెప్పారు. హోం ఓటింగ్ సమయంలో ఓటింగ్ కంపార్ట్ మెంట్ సహాయంతో రహస్య ఓటింగ్‌కు భంగం వాటిల్లకుండ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, ఎస్‌డిసీ గంగయ్య, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి లక్ష్మిరాజం, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లెక్కింపు కేంద్రంలో
# ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటి పేజీ తురువాయి..

డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు సందర్భంగా విఆర్‌కె కళాశాలలో ఏర్పాట్లను ఈనెల 28లోగా పూర్తి చేయాలని, పోలింగ్ తర్వాత ఈవియం లెక్కింపులు కేంద్రంలో భద్రపరచడం జరుగుతుందని, ఆ లోపల లెక్కింపు కేంద్రాల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పనులు సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు, డిఎస్పీ వెంకటస్వామి, పంచాయతీ రాజ్‌ఈఈ రహమన్, మున్సిపల్ కమిషనర్ అనిల్‌కుమార్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవిఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

మొదటి పేజీ తురువాయి..

జిల్లాలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ తరువాత పెద్దపల్లి, రామగుండం, మంథని అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ఈవిఎం యంత్రాలను తీసుకొని వచ్చి భద్ర పరిచేందుకు వీలుగా మార్కెట్ యార్డ్‌లోని 3వ నెంబర్ గోదాంను సిద్దం చేయడానికి జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహశీల్దార్ రాజ్‌కుమార్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులున్నారు.



# ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం

## కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

కాంగ్రెస అధికారంలోకి వస్తే ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుందని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ప్రజా దీవెన యాత్రలో భాగంగా 4వ రోజు శనివారం 29, 41, 27, 28వ డివిజన్‌లలో రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాదయాత్ర నిర్వహించి, ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు మంగళహారతులతో ఆయన ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ మన ప్రాంతంలో మార్పు జరుగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని అన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోకుండా బొందల గడ్డగా మారిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మాట తప్పమని, తెలంగాణ రాష్ట్రం ఇస్తామని చెప్పినామని, ఇచ్చామని, తెలంగాణ రాష్ట్రం వస్తే మన ప్రాంతం అభివృద్ధి అవుతదని అనుకుంటే బిఆర్ఎస్ పార్టీ దోపిడీ పాలన చేస్తుందని ఆరోపించారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్న బిఆర్ఎస్‌పార్టీని బొంద పెట్టాలని కోరారు. ఓట్ల కోసం వస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రశ్నించాలని కోరారు. బ్లాస్టింగ్‌లతో బయటకు వచ్చే విషవాయువులతో ప్రజలు అనారోగ్యాల పాలువుతున్నారని, హెల్త్ ఎమర్జెన్సీ పెట్టాల్సిన పరిస్థితి ఉందని, స్థానిక శాసన సభ్యునికి బుద్ధి చెప్పే సమయం వచ్చిందని అన్నారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే రామగుండంను అభివృద్ధి చేస్తానని అన్నారు. అంతకు ముందు బాపూజీ నగర్‌లో రాజ్‌ఠాకూర్ సమక్షంలో బిఆర్ఎస్‌కు చెందిన బండారి సతీష్, బి.అనిల్, గౌసియాతోపాటు పలువురు కాంగ్రెస్ చేరగా, వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

FormatC-1

Declarationaboutcriminalcases

*(Asperthejudgmentdated25thSeptember,2018,ofHon'bleSupremeCourtinWP(Civil)No.536of2011(PublicInterestFoundation&Ors.Vs.UnionofIndia&Anr.)*

Nameand addressofcandidate:**ADLURI LAXMAN KUMAR**

Nameofpoliticalparty :**INDIAN NATIONAL CONGRESS (INC)**
*(Independentcandidatesshouldwrite"Independent"here)*

NameofElection : **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY 2023**

*NameofConstituency:**(22) DHARMAPURI**

I**ADLURI LAXMAN KUMAR**acandidatefortheabovementioned election, declare for public information the following details about my criminalantecedents:

(A)Pendingcriminalcases

| Sl.No. | NameofCourt | Case No. anddated | Status of case(s) | Section(s)offactsconcerned Andbriefdescription ofoffence(s) |
|---|---|---|---|---|
| 1. | PT(PCR Court) Karimnagar | FIRNO.97/2019 28-04-2019 | Examination stage | Section- 188, 341, 186 r/w 34 IPC |
| 2. | PT (JMEC Court Dharmapuri) | FIR NO 436/2021 04-12-2021 | Summons served | Section-188, 341, r/w 34 IPC |
| | | | | |

(B)Detailsaboutcasesof convictionforcriminaloffences

| Sl.no. | NameofCourt& date(s)oforder(s) | Descriptionofoffence(s)& punishmentimposed | MaximumPunishmentImposed |
|---|---|---|---|
| 1 | NA | NA | NA |

S/d IADLURI LAXMAN , (22) - DHARMAPURI

# ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**వేములవాడ, ప్రభాతవార్త.**

నవంబర్ 30వ తేదీన జరిగే శాసనే సభ ఎన్నికల్లో పోలీసులు తమ వంతు విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం సాయంత్రం వేములవాడ పట్టణ పోలీసు స్టేషన్‌లో డిఎస్పీ, సిఐలు, ఎస్ఐలు, కానిస్టేబుల్, హోంగార్డ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ బాధ్యతగా విధులు నిర్వహిస్తూ ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలు అయిపోయే వరకు సెలవులు తీసుకోరాదని తెలిపారు. అవాంఛనీయ సంఘటన ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. నేర చరిత్ర గల వ్యక్తులపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని అన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం ప్రతి పోలీసు లోబడి పని చేయాలని ఆదేశించారు.



Information Regarding Pending Criminal Cases against Candidate: FORMAT C-1

NAME AND ADDRESS OF CANDIDATE : T.JEEVAN REDDY
NAME OF POLITICAL PARTY : INDIAN NATIONA CONGRESS
NAME OF ELECTION : TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY
NAME OF CONSTITUENCY : 21-JAGTIAL

I, T. JEEVAN REDDY, a candidate for the above mentioned election, declare for public information the following detials about my Criminal antecedents.

(A) PENDING CRIMINAL CASES : FOUR

| S.NO. | NAME OF COURT | CASE, NO, AND DATED | STATUS OF CASE(S) | SECTION(S) OF ACTS CONCERNED AND BRIEF DESCRIPTION OF OFFENCE(S) |
|---|---|---|---|---|
| 1 | Criminal Courts NAMPALLY HYDERABAD | FIR No.38/2021 Saifabad P.S. | C.C.No. AWAITED | Under Section 143,147,341,290 R/W149 ipc. On the call Given by AICC, Activist of TPCC Organised "LAY SEIZE" of Raj Bhavan, Hyderabad, on 19.01.2021 Against Three FARM Laws, gathered at Assembly Premises, took Rally without permission. |
| 2 | 3-JMFC, PCR Spl.MOBILE Court KARIMNAGAR. | C.C.No.551of 2019 19-01-2014 | SUMMONS | Under Section 188, 171(1) IPC.That on 26-11-2018, T.Jeevan Reddy, along with Gadi Vamshi Kumar (GADDAR), Rachapally villages, whithout taking permission from Returning Officer and Violeted Model Code of Conduct(MCC). |
| 3 | NOT APPLICABLE | FIR No.268 of 2021 P.S. Jagtial Town | Under Investigation | Under Section 188,341 R/W 149 IPC and 51 B Disaster Management Act 2005. That on 11-06-2021 at New Bus Stand Jagtial, T.JEEVAN REDDY and others Congress Party Activists formed Unlawful Assembly against increase Petrol, Diesel, Cost and other Essential COMMODIATES PRICES |
| 4 | NOT APPLICABLE | CRIME No.177/2022,P.S. Jagtial Town | Under Investigation | Under Sectio 143,341, R/W 149 IPC Dated 16-03-2022, Notice U/S 41-A(1) of Cr.P.C. Served. Other Detail NOT KNOWN. |

B DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES : NIL

S/d T.JEEVAN REDDY,21-JAGTIAL

# నేరాలు-దారుణాలు

## జీవితం పై విరక్తి చెంది వృద్ధుని ఆత్మహత్య

**సైదాపూర్, ప్రభాత వార్త:**



జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్న సంఘటన సైదాపూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. సైదాపూర్ ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపిన వివరాల ప్రకారం.... సైదాపూర్ మండలం ఘణపూర్ గ్రామంలో శనివారం మధ్యాహ్నం తిప్పారపు మీనయ్య (72) తండ్రి వెంకటయ్య ఇంట్లో ఎవరు లేని సమయంలో అనారోగ్య కారణంతో జీవితం పై విరక్తి తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని, మృతునికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. పెద్ద కుమారుడు తిప్పారపు సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# తెలంగాణలో బిఆర్ఎస్ పాలనను అంతమొందించాలి

## రాష్ట్రంలో అధికారంలోకి రానున్న కాంగ్రెస్

## మంథని ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**ముత్తారం, ప్రభాతవార్త.**

తెలంగాణలో బిఆర్ఎస్ పాలనను అంతమొదించాలని ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం ముత్తారం మండలంలోని రామకిష్టాపూర్, సీతంపల్లి, శుక్రవారంపల్లి, రంగయ్యపల్లి, జిల్లల్లపల్లి, ఖమ్మంపల్లి, అడవీశ్రీరాంపూర్, కేశనపల్లి గ్రామాల్లో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంథని కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కెసిఆర్ అణిచివేత ధోరణితో పాలనను కొనసాగిస్తున్నారని, ప్రశ్నించే గొంతుకలను నొక్కివేస్తున్నారని అన్నారు. కెసిఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని, ఓటుతో బిఆర్ఎస్ పార్టీకి ఈ సారి తగిన బుద్ధి చెప్పాలనిఅన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదలకు న్యాయం జరుగుతుందని, అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని, సంక్షేమం అందరికీ అందుతుందని అన్నారు. దేశ హితం కోరుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని, కాంగ్రెస్ ఈసారి తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. మంథనిలో తాను ఇప్పటి వరకు ఎమ్మెల్యేగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని, సంక్షేమ పథకాలను అర్హులకు అందించానని అన్నారు. మంథనిలో ఈ సారి తనను భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల మహిళలు, ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, కాంగ్రెస్ నాయకులు బగ్గని మొగిలి, గాదం శ్రీనివాస్, కోల విజయ్ గౌడ్, గంగుల రాజలింగు, తన్నీరు రాజేశం, కొలిపాక శంకర్, తీర్థాల సురేందర్ తదితరులున్నారు.



# కౌంటింగ్ నిర్వాహణకు కట్టుదిట్టమైన కార్యాచరణ

## కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

**రామగిరి-ప్రభాతవార్త**

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు కట్టుదిట్టమైన కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రామగిరి మండలంలోని సెంటినరికాలని లో ఉన్న జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా, పెద్దపల్లి, మంథని అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్రీధర్, పోలీస్ పరిశీలకులు కె. కిశోర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ నిమిత్తం చేయనున్న ఏర్పాట్లపై ఎన్నికల పరిశీలకులకు జిల్లా కలెక్టర్ వివరించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు డిసెంబర్ 3వ తేదిన జరుగుతుందని, మన జిల్లాలోని పెద్దపల్లి, మంథని, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లను చేయాలని, ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా కౌంటింగ్ చేపట్టేందుకు కట్టుదిట్టమైన ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.








## రామకృష్ణకాలని పాలకేంద్రంలో పశు వైద్యశిబిరం..



**తిమ్మాపూర్, ప్రభాత వార్త, నవంబర్18**

కరీంనగర్ డైరీ వారి ద్వారా రామకృష్ణకాలని పాల ఉత్పత్తి సంస్థ ఆధ్వర్యంలో సిరికొండ వెంకట్రావ్ అద్యక్షతన పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కట్టని ఎదకు రాని మొదలైన పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చినట్లు పాలకేంద్రం అద్యక్షులు సిరికొండ వెంకట్రావ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డైరీ డాక్టర్లు, పాలకేంద్రం డైరెక్టర్లు పాల ఉత్పత్తి రైతులు తదితరులు పాల్గోన్నారు.

## 12వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ గెలుపుకోసం ప్రచారం



**కోరుట్ల, ప్రభాతవార్త**

కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌ను గెలుపించాలని కోరుతూ పట్టణంలోని 12వ వార్డులో సంజయ్‌కుమార్ సతీమణి దీప్తి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కోరుట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు నిలిపాడన్నారు. తన భర్త సంజయ్ మంచి డాక్టరని తన భవిష్యత్తును కోరుట్ల నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసమే రాజకీయాల్లో వచ్చారన్నారు. ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సైతం కోరుట్ల నియోజకవర్గంలో ఉచిత వైద్య శిబిరాలు, యువతకు ఉద్యోగ కల్పనతో పాటూ కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు యశోద ఆస్పత్రిలో డిస్కౌంట్‌లు కల్పిస్తూ ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలిచారన్నారు. ఈ ఎన్నికల్లో సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలుపించాలని, కోరుట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆడెపు కమలమధు, మాజీ కౌన్సిలర్ గంద్ర శిల్ప, నాయకులు బర్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

## 30వ వార్డులో గడప గడపకు కాంగ్రెస్

**కోరుట్ల, ప్రభాతవార్త**

కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి జువ్వాడి నర్సింహారావు మద్దతుగా కోరుట్ల పట్టణంలోని 30వ వార్డులో పట్టణ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ ఎంబేరి సత్యనారాయణ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6గ్యారెంటీలను అమలు చేయడంతో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగకరం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద యువతి ఆర్థిక సహాయం



**రాయికల్, ప్రభాతవార్త**

పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సంధ్యా అనే యువతి వివాహానికి ఖర్చుల నిమిత్తం ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 8వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా యువతి బంధువుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అమ్మ-నాన్న మరణించడంతో అనాథగా పేదరికంలో ఉన్న యువతికి స్వచ్ఛందంగా ఎలాంటి లాంఛనాలు లేకుండా వివాహం చేసుకుంటానని ఓ యువకుడు ముందుకు వచ్చాడన్నారు. ఆ యువకునితో పెళ్లి చేసేందుకు నిర్ణయించామని, వివాహ ఖర్చుల నిమిత్తం దాతల ఆర్థిక సహాయం కోరుతున్నామన్నారు. దీనికి స్పందించిన ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు ఆర్థిక సహాయం చేయడం పట్ల ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కడకుంట్ల జగదీశ్వర్, ఎద్దంటి ముత్యంపురాజురెడ్డి, ఇమ్మడి విజయ్, కళ్లెం శ్రీనివాస్, కిరణ్‌రావు, సురేష్, రాజు, రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిశక్తి మాత అమ్మవారికి 10గ్రాములు బంగారు అభరణం అందజేత

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో నిర్వహించే త్రిశక్తి మాత దేవాలయంలోని అమ్మవారికి నిజామాబాద్‌కు చెందిన శ్రీరామ్ బాల్‌కిషన్-లత దంపతుల కుమారుడు ఆదిత్యవిశ్వనాథ్-ప్రసూన దంపతులు 10గ్రాముల బంగారంతో చేయించిన బంగారు అభరణాన్ని ఆలయంలో ఆలయ అధ్యక్షుడు కటుకం గణేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం త్రిశక్తి మాత అమ్మవారును దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి కోరికలు నెరవేర్చామని అమ్మను వేడుకున్నామన్నారు. తాము మొక్కుకున్న కోరికలు నెరవేరడంతో తమ చిరు కానుకగా అమ్మవారికి 10గ్రాముల బంగారు నక్లెన్‌లు అందించామన్నారు. ఇలాంటి మహిమ గల అమ్మవారు కోరుట్ల పట్టణంలో ఉండడం కోరుట్ల ప్రజల అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో నవదుర్గా మండలి గౌరవాధ్యక్షుడు కట్ట నారాయణ, మండలి సభ్యులు పాల్గొన్నారు.



## ఎన్నికల పోలింగ్ బూత్ లను పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్ శ్రీధర్



**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల ఎన్నికల పోలింగ్ బూత్ లను శనివారం పెద్దపల్లి నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సిఎన్ శ్రీధర్ పరిశీలించారు. పోలింగ్ బూత్ లలో ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ కు పోలింగ్ బూత్‌లలో వసతులు ఏర్పాటు చేయాలని, అలాగే ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల అబ్జర్వర్ శ్రీధర్ సంబంధిత అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట సుల్తానాబాద్ సిఐ జగదీష్, ఎస్ఐ శ్రీధర్, అమృత్ కుమార్, జహీద్ పాషా, ఆర్ఐ నర్సింగారావు, సీనియర్ అసిస్టెంట్ వైశాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో అస్వస్థతకు గురైన ఎమ్మెల్సీ కవిత

**రాయికల్, ప్రభాతవార్త**

రాయికల్ మండలంలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అస్వస్థతకు గురయ్యారు. మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలో ప్రసంగిస్తుండగా ఒక్కసారిగా ఆమె ప్రచార రథంపైనే కళ్లు తిరిగి కిందపడిపోగా, కొద్ది సేపటికి తేరుకోగా తిరిగి ప్రచారం కొనసాగించారు. ఎమ్మెల్సీ కవిత అస్వస్థతకు గురికావడంతో నాయకులు, కార్యకర్తలు ఆందోళనలకు గురయ్యారు.



## మున్సిపల్ సిబ్బంది ఆఫీసుకు రావడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మున్సిపల్ సిబ్బంది ఆఫీస్‌కు రావడం లేదని ఫోన్ చేసిన లిఫ్ట్ చేయడం లేదని జగిత్యాల 35వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషకు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల మున్సిపాలిటీ పని చేస్తుందా...? లేదా ..? అని అయెమయ పరిస్థితుల్లో పట్టణ ప్రజలు అడుగుతున్న పరిస్థితి. ఎందుకంటే మున్సిపల్ కమీషనర్ 09-10-2023 రోజున తెలంగాణ ఎలక్షన్ గురించి డిక్లరేషన్ ఎలక్షన్ కమీషన్ ఇచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు కౌన్సిల్ సభ్యుల ఫోన్లను లిఫ్ట్ చేయకుండా క్రింది స్థాయి ఉద్యోగులకు కూడా ఎలక్షన్ కోడ్ ఉంది. కౌన్సిలర్ల ఫోన్ లిఫ్ట్ చేయవద్దని వాళ్లతో ఎటువంటి పనులు చెప్పిన పనులు చేయవద్దని ఆదేశాలు జారీ చేయడం వల్ల ఏ ఉద్యోగి కూడా మా ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు. పోనీ మేము చెప్పిన పని చేయనప్పుడు కనీసం ప్రజల పనులు చేయాలి. కదా..? ఎలక్షన్ డ్యూటీలో ఉన్న అని కమీషనర్, క్రింది స్థాయి ఉద్యోగులు చెప్పుకుంటూ ప్రజలను ఆఫీస్ చుట్టూ తిప్పుతూ ఒక పనిచేసిన దాఖలాలు లేవు. మున్సిపల్ ఆఫీస్‌లో ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లకు, టిపిఒ, ఏఈలకు ముగ్గురు కంప్యూటర్ ఆపరేటర్లుకు డ్యూటీ (ఎలక్షన్) ఉంటే కమీషనర్ ఆఫీస్‌కు వచ్చిన తన ఛాంబర్లో కూర్చోని ప్రజలకు సమాధానం చెప్పాలి ఉండగా, మేనేజర్ చాంబర్లో, లేదా టౌన్ ప్లానింగ్ మిగితా సెక్షన్‌లో కూర్చొంటూ అయినకు కావాల్సిన పనిని చేసుకొని వెళ్లిపోతున్న సందర్భం. జగిత్యాల పట్టణ ప్రజలకు సంబంధించిన పనుల కొరకు వచ్చిన ప్రజలకు సంబంధించిన పనుల కొరకు వచ్చిన ప్రజలకు అధికారులు ఎలక్షన్ డ్యూటీలో ఉన్నారు. వాళ్ళు వచ్చే దాకా పనికాదు. అని తిప్పి పంపుతున్న అధికారులు, ఆఫీస్ చుట్టూ తిరిగి బేజారు అవుతున్న ప్రజలు కావున మున్సిపల్ ఆఫీస్‌కు తాళం వేసి అక్కడ అధికారులు అందరూ ఎలక్షన్ డ్యూటీలో ఉన్నారు కావున తాళం వేసామని ఒక్క ప్లెక్సీ ఏర్పాటు చేయాలని ప్రజలందరి పక్షాన మా మనవి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## సర్వసభ్య సమావేశం వాయిదా

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 18 ః**

మణుగూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం వాయిదా పడింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కారం విజయ్‌కుమారి అధ్యక్షతన నిర్వహించాల్సిన సమావేశం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున శాసన సభ ఎన్నికల దృష్ట్యా అధ్యక్షుల అనుమతితో సమావేశం వాయిదా వేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. చంద్రమౌళి తెలిపారు.

## ఓటరు స్లిప్పులు పంపిణీ

కరకగూడెం, ప్రభాతవార్తః



కరకగూడెం మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి శాంసుందర్ రెడ్డి ఆద్వర్యంలో శనివారం ఓటరు స్లిప్పులు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 21 వ తేదీలోపు పంచాయితీలోని ప్రతి ఓటరుకు స్లిప్పులు అందజేనున్నట్లు తెలిపారు ఎవరికైనా ఓటరు స్లిప్పు అందక పోయిన పేరులో తప్పులు ఉన్నా తమను సంప్రదించాల సూచించారు.. ఆయన వెంట పంచాయితీ సిబ్బంది ఉన్నారు.

## పోలీసుల ఫ్లాగ్ మార్చ్



కరకగూడెం, ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కరకగూడెం పోలీసులు శనివారం సాయంత్రం కరకగూడెం సెంటర్ నుండి భట్టుపల్లి స్కూల్ వరకు సాయుధ పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.. ఈ సందర్భంగా ఏడూళ్ల బయ్యారం సిఐ శివప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాతంగా జరిగేందుకు రాజకీయపక్షాలు, ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల రూల్స్ ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని సూచించారు.. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.. ఈ ఫ్లాగ్ మార్చ్ కరకగూడెం ఎస్ఐ రాజారాం ఆద్వర్యంలో కేంద్ర, రాష్ట్ర బలిదాల సహాయంతో నిర్వహించారు.

## పదిలో నూరుశాతం ఉత్తీర్ణతకు కృషిచేస్తాం

*అశ్వాపురం, నవంబర్18, ప్రభాతవార్త.*



పాఠశాలలో చదువుతున్న అంగ్ల తెలుగు మీడియం పదవతరగతి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణతకు కృషి చేస్తామని ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపీకృష్ణ అన్నారు. శనివారం మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవతరగతిలో రెండు మీడియాలలో కలిపి 44మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని అందరి ఉత్తీర్ణతకు కృషి చేస్తున్నామని అన్నారు. విద్యార్థులను ప్రతిరోజు పాఠశాలకు పంపించాలని, సెల్‌ఫోన్లకు టీవీలకు విద్యార్థులను దూరంగా వుంచాలని, పిల్లలను తల్లిదండ్రులు కూడా ఇంటివద్ద చదివించాలని కోరారు. పాఠశాలలో ఉదయం సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతులకు విద్యార్థులంతా హాజరు కావాలని తెలిపారు. విద్యార్థుల ప్రతిభా పాటవాలపై ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పదవతరగతి బోధించే ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సమావేశంలో మల్లెలమడుగు పంచాయతీ వార్డుసభ్యురాలు దేవరపు యాకమణి, ఎస్ఎంసీ సభ్యురాలు సోలిపురం గీత కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గౌతమీనగర్‌లో ఓటరు స్లిప్‌లు పంపిణీ

*అశ్వాపురం, నవంబర్18, ప్రభాతవార్త.*

ఈ నెల 30న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం మండలకేంద్రంలోని గౌతమీనగర్‌లో తహశీల్దార్ స్వర్ణలత ఓటరు స్లిప్‌లను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 24గ్రామపంచాయతీలలో పోలింగ్ బూత్ లెవల్ ఆఫీసర్లు పోలింగ్ స్లిప్‌లను పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేశ్వరరావు పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ చక్రధరాచారి పాల్గొన్నారు.



## రావి ఆకుపై క్రికెట్ వరల్డ్ కప్ చిత్రం

### ఇండియా టీమ్ గెలవాలని క్రికెట్‌పై అభిమానం చాటుకున్న ప్రముఖ సూక్ష్మ కళాకారుడు, కవి చోళేశ్వర్ చారి



గొల్లపల్లి, ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన ప్రముఖ సూక్ష్మ కళాకారుడు, కవి గాలిపెల్లి చోళేశ్వర్ చారి రావి ఆకుపై వరల్డ్ కప్‌ను అద్భుతంగా మలిచాడు. ఆదివారం జరిగే వరల్డ్ కప్ పోటీల్లో ఇండియా టీం గెలిచి ప్రపంచ ఛాంపియన్‌లో గెలవాలని ఆశిస్తూ అభిమానంతో రావి ఆకు మీద చిత్రించినట్లు చోళేశ్వర్ చారి తెలిపారు. రావి ఆకుపైన భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ చిత్రం, ఐసిసి వరల్డ్ కప్ 2003 ఇండియా అని చిత్రించడం విశేషం. ప్రస్తుతం చారి వేములవాడలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆర్ట్ టీచర్‌గా పనిచేస్తున్నారు. ఇంతకుముందు కూడా చోళేశ్వర్ చారి ఇలాంటి ఎన్నో చిత్రాలను ఆకులమీద, ప్రముఖమైన రోజుల్లో చిత్రిస్తూ సుద్ద ముక్కల మీద వెయ్యికి పైగా శిల్పాలని చెక్కి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లాంటి ఎన్నో వరల్డ్ రికార్డులు సాధించాడు. తెలంగాణ ప్రభుత్వంచే 2018లో ఉత్తమ శిల్పకారునిగా అవార్డు అందుకున్నాడు. ఈ సందర్భంగా క్రికెట్ అభిమానులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## గ్రామాల్లో జోరందుకున్న దావతులు

**చందుర్తి, ప్రభాతవార్త.**

సాధారణ ఎన్నికలకు గడువు దగ్గర పడుతున్న నేపథ్యంలో గ్రామాల్లో విందు, వినోదాలు (దావతులు) జోరందుకున్నాయి. ఒక్కొక్క పార్టీ నుంచి బూత్ కమిటీలకు 25వేల నుంచి 50వేల వరకు డబ్బులు ఇవ్వడంతో గ్రామాల్లో నలుగురుతో ప్రచారాన్ని నిర్వహించి, రాత్రిపూట చికెన్, మందుతో దావత్‌లు నిర్వహిస్తున్నారు. ఇది ఇలా ఉండగా గ్రామాల్లోకి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారానికి వచ్చినప్పుడు జనాన్ని సమీకరణ చేసేందుకు ఒక్కొక్క మహిళకు అభ్యర్థి రెండు వందల చొప్పన ఇస్తుండగా, ఇందులో తక్కువ మందిని పిలిచి, అందులో కోతలు విధిస్తున్నట్లు గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఎన్నికలు గ్రామాల్లో పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. పని లేని వారికి ఎన్నికలు మంచి ఉపాధినిస్తున్నాయి.

## దోమల మందు పిచికారి

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 18 ః**

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం మండలంలో మారుమూల గిరిజన గ్రామం బుగ్గలో పోకల్ స్ప్రే స్పెషల్ రౌండ్ దోమల నివారణ కోసం దోమల మందు పిచికారి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దోమల నివారణకై సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యానాయక్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, ఉమేష్, కౌసల్య, రవి, మీనా తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల కక్కుర్తి కోసమే ప్రాజెక్టుల్లో నాసిరకం



కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నర్సింగరావు

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**
బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో చేపట్టిన పలు ప్రాజెక్టు పనుల్లో కల్వకుంట్ల కుటుంబ సభ్యులు కమీషన్లకు కక్కుర్తి పడి నాసిరకం పనులు చేపట్టినా పట్టించుకోకపోవడం సిగ్గుచేటని కోరుట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. శనివారం మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్, రామలచ్చక్కపేట, ఆత్మనగర్, ఆత్మకూర్‌లతో పాటు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాగా ఆయాగ్రామాల్లో ఎన్నికల ప్రచారానికి వచ్చిన జువ్వాడి నర్సింగరావుకు డప్పు కళాకారులు, మహిళలు మంగళహారతులతో, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఇట్టి ర్యాలీలో పాల్గొన్న జువ్వాడి నర్సింగరావుతో యువకులు సెల్ఫీలు దిగి పూలమాలలతో సన్మానించారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్‌లు రెండు పార్టీలు ఒక్కటేనని అందుకే నిజామాబాద్ ఎంపి, బిజెపి అభ్యర్థి అర్వింద్‌ను ఓడిస్తానని సవాలు విసిరిన ఎమ్మెల్సీ కవిత లోపకాయర ఒప్పందం ఉన్నందునే పోటీలో నిలబడలేదన్నారు. గత 15సం.లుగా అధికారంలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను విస్మరించి ఆరాచక పాలన కొనసాగించారాని బిఆర్ఎస్ పార్టీ



అభ్యర్థికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకంతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రైతుల ఋణమాఫీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల ఋణమాఫీతో పాటు మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. నియోజకవర్గంతో పాటు అన్ని వర్గాల ప్రజల సమస్యలు తీరాలంటే చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు తోగిటి అంజయ్య, పాలెపు నీల, ఏనుగు భూలక్ష్మి, నాయకులు తిపిరెడ్డి అంజిరెడ్డి, పిడుగు తిరుపతిరెడ్డి, నేరెళ్ళ శ్రీనివాస్, గోరుమంతుల ప్రవీణ్, చిలివేరి విజయ్, చిలివేరి దిలిప్, ఇల్లెందుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందాయని, సుస్థిర పాలన అంది నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకెళ్ళాలంటే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావుకు ఓటు వేసి గెలిపించాలని కా ంగ్రెస్ శ్రేణులు తెలిపారు. పట్టణంలోని 11వ వార్డులో గడపగడపకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను వివరిస్తూ చేతి గుర్తుపై ఓటు వేయాలని శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అవినీతి, ఆరాచాకాలను ప్రజలు గుర్తించి కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని జువ్వాడిని బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమొరెడ్డి లింగారెడ్డి,డా.బెజ్జారపు శ్రీనివాస్, ఇల్లెందుల రాజు, గంగోని బాలయ్య, ముగ్గ గణేష్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## గోల్‌హనుమాన్ ఏరియాలో జువ్వాడి ఎన్నికల ప్రచారం

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
ఈనెల 30న ఎన్నికలు జరగనున్న శాసన సభ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న జువ్వాడి నర్సింగరావు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు కోరారు. శనివారం పట్టణంలోని గోల్‌హనుమాన్ ఏరియాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే ప్రింటర్ అసోసియేషన్ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ కాంగ్రెస్ తన ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో పాటు కాంగ్రెస్ అఖిల భారత అధ్యక్షుడు మల్లిఖార్జున కార్గే ప్రకటించినటువంటి ఉద్యోగ నియమకాలు కానీ, గృహలక్ష్మి కానీ తదితర కార్యక్రమాలను కూడా తూచ తప్పకుండా అమలు చేస్తానని రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కెసిఆర్‌ను అవినీతి వరుడు, అసమర్ధుడైన ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల



విద్యాసాగర్‌రావు తన కొడుకును ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లింగం, మాజీ సర్పంచ్ నర్సాగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ డబ్బులు చెల్లించాలని బిఎల్ఓల వినతి



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**
చేసిన పనికి పెండింగ్ డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బిఎల్ఓలు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ గంగాధర్‌కు శనివారం వినతి పత్రంను అందజేశారు. జూన్ మాసంలో బిఎల్ఓలు అందరూ కలిసి పనులు చేయగా అందులో కొందరికి డబ్బులు రాగా 8 మందికి డబ్బులు రాలేదని వాపోయారు. చేసిన పనికి డబ్బులు రాకపోవడంతో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఇప్పటివరకు బిల్లులు రాలేవన్నారు. అయినా విధులు నిర్వహించామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించే విధంగా చూడాలని ఆర్ఐకి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓలు సమీ సుల్తానా, సుందరగిరి గంగామణి, జాలిగామ రమాదేవి, గిరిజ, ఇందిరా, విజయలక్ష్మి రాధ, పద్మ, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల నియోజకవర్గంలో బిజెపికి బిగ్ షాక్



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**
పట్టణానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పెద్ద సామాజిక వర్గానికి చెందిన మెట్‌పల్లి మాజీ సర్పంచ్ సాంబారి ప్రభాకర్ శనివారం బిజెపి పార్టీకి రాజీనామా చేసి అధిష్టానానికి పంపించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గత ఎంపి ఎన్నికల్లో ఇప్పటి ఎంపి అర్వింద్ నా సహకారం కోసం సంప్రదించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తానని మాట ఇవ్వని మాటను నమ్మి ఎంపిగా అర్వింద్ గెలవడం కోసం అహర్నిశలు శ్రమించి గెలిపించి పద్మశాలి యుద్ధభేరి కోరుట్ల కార్యక్రమంను నా భుజ స్కంధాలపై వేసుకుని విజయవంతం చేసానన్నారు. దీని వల్ల నియోజకవర్గ స్థాయిలో బిజెపి చక్కటి ఆదరణ లభించగా తన స్వంత లాభం కోసం తనను వంచించి ఎంపి అర్వింద్ నాకు కోరుట్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే టికెట్‌ను బిజెపి నుండి కేటాయించలేదని తానే స్వయంగా పోటీ చేస్తున్నారాని ఇలాంటి మోసపూరిత వ్యక్తి అయిన అర్వింద్‌తో కలిసి పనిచేయడం ఇష్టం లేక బిజెపికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ నాయకులు, తదితరులున్నారు.

## స్నేహితుడికి ఆర్థిక సాయం అందజేత

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**
మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామానికి చెందిన బసోజి వెంకటేష్ తన మిత్రుడు నితిన్ తల్లిదండ్రులకు రూ.60వేలను శనివారం అందజేశారు. కొద్ది రోజుల క్రితం ధర్మారం దగ్గర యాక్సిడెంట్ జరిగి హాస్పిటల్‌లో ఉన్న తరుణంలో బాధితుడు నితిన్ నిరుపేద కుటుంబానికి చెందినవాడు కావడంతో మిత్రుడికి సాయం అందించడం కోసం వెంకటేష్ మిగిలిన మిత్రులతో కలిసి విరాళాలు సేకరించి రూ.40వేలను జమచేసి, రామకృష్ణ కాలేజి యాజమాన్యం అందించిన రూ.20వేలతో కలిపి రూ.60వేలను మిత్రుడి కుటుంబానికి అందజేశారు.

# విద్యార్థులకు సామాజిక సేవలపై అవగాహన

**-మణుగూరు డిగ్రీ కళాశాల**

**ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్**



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 18**
విద్యార్థులకు సామాజిక సేవలపై అవగాహన కల్పించాలని ప్రతి శనివారం డిగ్రీ కళాశాల విద్యార్థులను వాలంటీర్లుగా కళాశాలలకు పంపించి సామాజిక సేవా కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొలిమెట్టు కార్యక్రమంలో పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. డిగ్రీ కళాశాల విద్యార్థులను తొలి మెట్టు కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలలకు పంపి సేవా అంశాలపై పూర్తి అవగాహన కల్పిచడం జరుగుతుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జూపూడి అనిల్‌కుమార్, అధ్యాపకులు డాక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖరీమ్, డాక్టర్ అనురాధ, డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ భాస్కర్‌రావు, సాంబమూర్తి, నాగిరెడ్డి, జబ్బార్, సతీష్, స్రవంతి, పాల్గొన్నారు.

# పకడ్బంధీగా ఎన్నికల ఏర్పాట్లు పూర్తిచేయాలి

**- కలెక్టర్ సిక్తాపట్నాయక్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
ఎన్నికల విధుల నిర్వాహణలో అధికారులు ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్ న్నారు. శనివారం జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాలైన వరంగల్ పశ్చిమ, పరకాల అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణకు ఈవీఎంలకు సంబంధించిన రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కార్యాలయంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. హెచ్. ఎన్‌గోపా లకృష్ణతో కలిసి సంబంధిత అధికారులతో ఈవీఎం రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలోని పరకాల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 239 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వరంగల్ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 244 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. వాటికి సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్దా శుక్లా, ఆర్డీవోలు రమేష్, శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈవి శ్రీనివాసరావు, రాంప్రసాదరావు, అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సెయింట్ మేరీస్ స్కూల్లో స్వయం పరిపాలన వేడుకలు

హసన్‌పర్తి,ప్రభాతవార్త
వరంగల్ మహానగరంలోని 66వ డివిజన్ హసన్‌పర్తిలో గల సెయింట్ మేరీస్ ఇంగ్లీస్ మీడియం పాఠశాలలో శనివారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విధులు నిర్వహించి స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారి విద్యార్థినిలు పట్టు చీరలను ధరించి నిజమైన టీచర్లుగా వ్యవహరిస్తూ ఆనందంగా గడిపారు. ప్రతి రోజు తమకు విద్యను బోధించే టీచర్లను అనుకరిస్తూ బోధించడం విద్యార్థులను ఆకట్టుకుంది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వివిధ తరగతులకు సబ్జెక్టు వాయిసునగా బోధన నిర్వహించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన సమావేశం లో ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బోధనలో తాము ఎదుర్కొన్న ఇబ్బందులను తాము అనుభవించిన అనుభూతులను వివరించారు కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రధానమైనది

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 18
ప్రభాతవార్త :
ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రధానమైన ఆయుధమని, ప్రతీ ఒక్కరూ ఓటు వినియోగంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ప్రజాస్వామిక పద్ధతిలో సేవచేసే నాయకులను ఎన్నుకోవాలని ఇందుకు ఓటు విలువను ప్రతీ ఒక్కరు అవగతం చేసుకోవాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. శనివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు ఓటుపై ప్రజలను చైతన్యం చేయాలని ఆయన అన్నారు. విద్యార్థులు వివిధ ప్రాంతాలలో గ్రామాలలో పర్యటించి ఓటు విలువను తెలియచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఓటు ఉన్న ప్రతీ వ్యక్తి ప్రజాస్వామ్య బద్ధంగా ఓటు సద్వినియోగం చేసుకోవాలని, ఇందుకు విద్యార్థులు ప్రజలను చైతన్యవంతులు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు మాట్లాడుతూ దేశ భవిష్యత్‌ను నిర్దేశించేది ప్రజాస్వామ్య వ్యవస్థను దీనికి ప్రధానమైనది ఓటు అని ఓటుకు ఎంతో శక్తి ఉందని దాన్ని సద్వినియోగం చేసుకునే అవకాశం ప్రజలకు ఉందన్నారు. ఐతే ఓటరు ప్రలోభాలకు లొంగకుండా ఆలోచించి ఓటు వేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ చందులాల్ విద్యార్థులు పాల్గొన్నారు.



## సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ కబడ్డీ టోర్నమెంట్ మహిళా టీం ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 18
ప్రభాతవార్త :
ఈనెల 22, 26మధ్య తమిళనాడు, కరైకుడిలోని అన్నామలై యూనివర్శిటీలో జరుగు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ కబడ్డీ టోర్నమెంట్ మహిళా టీంను ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య పి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో వరంగల్ టీఎస్‌డబ్ల్యుఆర్‌డీసీ నుంచి ఎస్. పూజిత, ఖమ్మం టీఎస్‌డబ్ల్యు ఆర్‌డీసీ నుంచి కె.భవాని, బి. ప్రియాంక, జె.అశ్విని, ఎం.స్వప్న, ఖమ్మం డిఆర్ఎస్ డిగ్రీ కాలేజీ నుంచి కె.శ్రావణి, బొల్లికుంట వాగ్దేవి ఫార్మసీ కాలేజీ నుంచి పి. శిరీష, కొత్తగూడెం టీఎస్‌డబ్ల్యు ఆర్‌డీసీ నుంచి ఎం.కుసుమ, హన్మకొండ కాకతీయ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీనుంచి ఎ. చందన, ఆసిఫాబాద్ టీటీడబ్ల్యు ఆర్‌డీసీ నుంచి ఎ.సోంబాయి, వరంగల్ లాల్ బహదూర్ కాలేజీ నుంచి ఎ.మౌనిక, విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల నుంచి బి.సుజాత ఉన్నారు. వీరికి కోచ్‌గా విశ్వవిద్యాల వ్యాయామ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎస్.కుమారస్వామి, మేనేజర్‌గా బొల్లికుంట వాగ్దేవి వ్యాయామ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.సునీల్‌రెడ్డి వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు వీరిని అభినందించారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



పరకాల, నవంబర్ 18, ప్రభాతవార్త
పరకాల పట్టణంలోని శారద విద్యాలయం ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులు, డీఈవో, ఇతర అధికారులుగా వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి బోధనోపకరణాలు, స్వయం అభ్యసన సామాగ్రితో చాలా చక్కగా తరగతులను నిర్వహించారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. తరగతుల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన చిన్నారులకు మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతితో పాటు పాల్గొన్న విద్యార్థులందరికీ అభినందన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మార్క సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కృషి పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ ఉండదని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలు చేరవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త



## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ యూత్ నాయకులు



రామగిరి-ప్రభాతవార్త
మండలంలోని పన్నూర్ ఎంపీటీసీ చిందం మహేష్ ఆధ్వర్యంలో పన్నూర్ బీఆర్ఎస్ పార్టీకి చెందిన యూత్ నాయకులు పెరుమళ్ళ శ్రావణ్ కుమార్, సాయికుమార్ శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ లోని బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం అని, పేద ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా నాయకత్వం గొప్పదని భావించి, కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. వీరికి ఏఐసీసీ కార్యదర్శి, మేనిఫెస్టో కమిటి చైర్మన్, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

## మెట్‌పల్లి వెల్డింగ్ సంఘం నూతన అధ్యక్షుడిగా సల్మాన్‌ఖాన్

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :
మెట్‌పల్లి వెల్డింగ్ సంఘం నూతన అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన మహ్మద్ సల్మాన్‌ఖాన్ శనివారం ఎన్నికయ్యారు. కాగా గౌరవాధ్యక్షుడిగా కంబ నాగరాజు, క్యాషియర్‌గా ముస్తక్‌లు ఎన్నికయ్యారు. ఈ మేరకు నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


## మన భవిష్యత్తు మన చేతిలో ఉంది

పర్వతగిరి, నవంబర్ 18, ప్రభాతవార్త
తెలంగాణ ప్రజల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని అందరి సంక్షేమం కోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైందని నిద్రాహారాలు మాని అవినీతి ప్రభుత్వానికి చెక్‌పెట్టే దిశగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో అవినీతి అక్రమాలు భూకబ్జాలు, దొరతనం పెరిగిపోయిందని వాటికి స్వస్తి పలకాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, పర్వతగిరి పట్టణ అధ్యక్షులు రామ్‌చందర్, రావూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆబర్ల రవి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సీరటి ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొట్ల కనకరాజు, బొట్ల వెంకన్న, లచ్చు, భాస్కర్, యూత్‌కాంగ్రెస్ నాయకులు రంజిత్, వంశీ, అఖిల్, సాయి, శ్రావణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

రాయపర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త
మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండపల్లి భిక్షపతి శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, రాయపర్తి పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ ఎంపీపీ నాగపూరి రాంబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఉండటి సతీష్, పార్టీ ముఖ్య నాయకులు సదా శ్రీను, రావుల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ప్రణవ గాలులు.. అడగడుగున మంగళనీరజనాలు






- బిఆర్ఎస్, బిజెపిలు దొందు.. దొందే.. హామీల అమలులో విఫలం

- కాంగ్రెస్ అభ్యర్థి ఒడితల ప్రణవ్

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగబోతున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతున్నదని, సర్వే సంస్థలు కుప్పలు తెప్పలుగా వెల్లడిస్తుండడంతో కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం పరిధిలోని అనేక పల్లెల్లో కాంగ్రెస్ పార్టీ ప్రణవ గాలులు వీస్తున్నాయి. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆరు సంక్షేమ పథకాలు, కొత్తగా మ్యానిఫెస్టో విడుదల చేసిన సంక్షేమ పథకాలు గ్రామాలలో అన్ని వర్గాల ప్రజలను ఆకర్షిస్తున్నాయి. పల్లెల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితలప్రణవ్ బాబు వెళ్లిన ప్రతిచోట మహిళలు, యువతి, యువకులు, వృద్దులు అడుగడుగున నుదుట తిలకం దిద్దుతూ మంగళహారతులు ఇస్తూ, గజమాలతో ఘనంగా సత్కరించారు. శనివారం హుజూరాబాద్ మండలంలోని సిర్సపల్లి, పోతిరెడ్డిపేట, వెంకట్రావ్‌పల్లి, రాంపూర్, జూపాక, బొత్తలపల్లి గ్రామాలతో పాటు కమలాపూర్ మండలం గుండెడు, కొత్తపల్లి, కన్నూర్, భీంపెల్లి గ్రామాలలో కాంగ్రెస్ ప్రచారం ముమ్మరంగా కొనసాగింది. గుండెడు, పోతిరెడ్డిపేట గ్రామాలలో అభ్యర్థి ప్రణవ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజులలోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. బిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయరని, అసత్య ప్రచారాలు చేస్తున్నారని ప్రణవ్ ఇరు పార్టీలపై ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో 500రూపాయలకే సిలండర్, 62లక్షల మంది మహిళలు ఉచితంగా ఆర్టీసి బస్సులలో ప్రయాణిస్తున్నారని గుర్తు చేసారు. కాంగ్రెస్‌పార్టీ మాట ఇస్తే.. తప్పదని, హామీలన్ని అమలు చేస్తామని, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలను కాపీ చేసి పెన్షన్లు పెంచెస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పుడు కూతలు కూస్తున్నదని, ఉన్న పెన్షన్లు సమయానికి ఇవ్వడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, ప్రతియేటా వంద కోట్ల రూపాయల తెచ్చిన ఇప్పటికి వెయ్యి కోట్ల రూపాయలు అయ్యేవని, బిఆర్ఎస్ నేతలు అభివృద్ది చేస్తామంటే మేమన్న వద్దన్నమా..? అని ప్రణవ్ బాబు ఎద్దేవ చేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. యువతి, యువకులు పోటీ పరీక్షలకు సిద్దమయ్యేందుకు డిజిటల్ లైబ్రరీలతో పాటు, స్టడి సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో దశాబ్దాలుగా ప్రజలు ఈటల రాజేందర్‌ను గెలిపిస్తూ వచ్చారని, ఇప్పుడు నియోజకవర్గ ప్రజలను కాదని, వారి అభిమానాన్ని తుంగలో తొక్కి హైద్రాబాద్‌లో ఆస్తులు కాపాడుకోవడానికి గజ్వేల్‌కు వెళ్లి మీ ముద్దు బిడ్డనని అనడం సిగ్గుచేటన్నారు. ఏడు సార్లు అవకాశం ఇచ్చినప్పటికి ఏం అభివృద్ది చేసారో ప్రణవ్‌బాబు డిమాండ్ చేసారు. ఉప ఎన్నికల్లో గెలిచి 3ఏండ్లు గడుస్తున్న తట్టెడు మట్టి మీ సొంత మండలం కమలాపూర్‌లో పోశావా..? ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని సైతం పూర్తి చేయలేని ఈటల రాజేందర్ బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రెండు ఒకటేనని ప్రణవ్‌బాబు తీవ్రంగా దుయ్యబట్టారు.

**హుజూరాబాద్‌లో రౌడియిజం.. గన్‌కల్చర్‌ను నిర్మూలిస్తా..** హుజూరాబాద్ నియోజకవర్గంలో గత కొంత కాలంగా రౌడియిజం, గుండాయిజం, గన్ కల్చర్‌తో రియల్ ఎస్టేట్ దందాను అధికార పార్టీల నేతలు అమాయక ప్రజలను వేదింపులకు గురిచేస్తూ, తప్పుడు డాక్యుమెంట్లు సృష్టిస్తున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే గన్ కల్చర్‌ను పూర్తి స్థాయిలో నిర్మూలిస్తామని ప్రణవ్‌బాబు తెల్పి చెప్పారు. జమ్మికుంటల లాంటి వ్యాపార కేంద్రంలో వ్యాపారులకు స్వేచ్ఛ లేదని అయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతానని, ఈ అరచకాలు అడ్డుకట్ట వేయాలంటే నియోజకవర్గంలోని ప్రజలు ఈ నెల 30న జరుగనున్న ఎన్నికలలో మీ బిడ్డగా కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని, అభ్యర్థి ప్రణవ్‌బాబు గ్రామగ్రామాన చేతులెత్తి ప్రజలకు దండం పెట్టారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, తిప్పారపు సంపత్, తౌటం రవీందర్, బాలసాని రమేష్, దేశిని ఐలయ్య , బండారి సదానందం, రాంచంద్రం, తాళ్లపెల్లి రాజేందర్, సుంకరి స్వరూప, చల్లూరి రాహుల్, లావణ్యలతో పాటు అనేక మంది కాంగ్రెస్ నేతలు, వేలాదిగా ప్రజలు పాల్గొన్నారు.

## రైతుల గుండెల్లో గుడికట్టుకున్న నాయకుడు సిఎం కేసిఆర్

- ఎమ్మెల్యేగా ఒక్క చాన్స్ ఇవ్వండి...

రెండు ఏండ్లలో ఈటలను మరిచిపోతారు.. బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత రాష్ట్ర రైతుల గుండెల్లో తన సంక్షేమ పథకాలతో గూడు కట్టుకున్న మహనీయుడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని, ఆ పెద్దాయన నోట హుజూరాబాద్ అబివృద్దికి భరోసా మాట రావడం మన నియోజకవర్గ ప్రజల అదృష్టమని బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజూరాబాద్ మండలం చిన్నపాపయ్యపల్లి, పెద్దపాపయ్యపల్లి, కాట్రపల్లి, దమ్మక్కపేట, ఇప్పల్ నర్సింగాపూర్ గ్రామాలలో అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డితో పాటు మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, కౌశిక్ సతీమణి శాలినిరెడ్డిలు సుడిగాలిలా పర్యటించారు. పెద్దపాపయ్యపల్లి, నర్సింగాపూర్ గ్రామాలలో ఆశేశంగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ నేను మీ బిడ్డలాంటి వాడిని, నేను ఎవరిపైన కోపానికి రాను.. ఎవరిపై అనుచితంగా మాటలు మాట్లాడను.. ఒక వర్గానికి చెందిన నాయకులు నా మీద పుకార్లు పుట్టించి, పండ్లో.. పండ్లు అంటూ నాపై దుష్పచారం చేసారని, ఆ దుర్మార్గులను శిక్షించే ఆయుధం ఓటు హక్కు మీ చేతిలో ఉందని, మీ బిడ్డగా ఈ నెల 30 తేదిన జరుగనున్న శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి అంటూ కౌశిక్‌రెడ్డి చేతులెత్తి దండం పెట్టారు. రాష్ట్రంలో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాబోతున్నదని, హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసిఆర్ పదవి బాధ్యతలు చేపట్టబోతున్నారని, అక్కడ ప్రభుత్వం మనదున్నప్పుడు ఇక్కడ కూడా మీకు సేవకునిగా పనిచేసావాడు.. మీ బిడ్డ అయి ఉన్నప్పుడే మన ప్రాంతం అభివృద్ది చెందుతుందని అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఆచారణకు ఆమోదయోగ్యంకానీ, తప్పుడు వాగ్దానాలు చేస్తున్నారని, వారు అన్నమాటలు ఇచ్చిన హామీలు నిన్న, మొన్న ఎన్నికలు జరిగిన కర్ణాటక రాష్ట్రంలో అమలు కావడంలేదని కౌశిక్‌రెడ్డి తెల్పి చెప్పారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో ప్రజలకు కావల్సింది.. అభివృద్ది. ఈటల రాజేందర్ అనే వ్యక్తి 23సంవత్సరాలుగా సానుభూతి మాటలతో ప్రజలను సన్నాయి నొక్కులు నొక్కుతూ ఓట్లు వేయించుకుని, ప్రజలను, అభివృద్దిని విస్మరించి, ముఖ్యమంత్రి కావాలన్న పేరాశతో హుజూరాబాద్ ప్రజలను విస్మరించి, గజ్వేల్‌కెళ్లి పోటీ చేస్తున్నారని, అక్కడ, ఇక్కడ రెండు చోట్ల ప్రజలు ఆయనకు గుణపాఠం చెప్పబోతున్నారని కౌశిక్‌రెడ్డి జోస్యం చెప్పారు. ఒక్కసారి మీ బిడ్డగా నాకు ఓటు వేసి గెలిపిస్తే.. కొద్ది కాలంలోనే మీఅందరి పాదసేవ చేసుకుంటూ ఈటల రాజేందర్‌ను మర్చిపోతారని కౌశిక్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతాంగానికి ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుభీమా, అన్ని రకాల పెన్షన్లు, 15లక్షల ఆరోగ్య భీమా, రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి భీమా, 400 రూపాయలకే గ్యాస్ సిలండర్, సౌభాగ్యలక్ష్మి కింద ప్రతి మహిళకు 3000 ఇవ్వనున్నదని కౌశిక్‌రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. జనవరి 1వ తేది నుండి రేషన్ కార్డు లబ్దిదారులందరికి ప్రభుత్వం సన్నబియ్యం ఇవ్వబోతున్నదన్నారు. వెయ్యికోట్ల రూపాయలు తీసుకువచ్చి హుజూరాబాద్‌ను అభివృద్ది చేయడమే నా జీవిత లక్ష్యమని కౌశిక్‌రెడ్డి విన్నవించారు.

**మీ ఇంటి బిడ్డగా... మా కష్టాన్ని గుర్తించండి..** గత 15 సంవత్సరాలుగా హుజూరాబాద్ నియోజకవర్గంలో ఉంటూ ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకుంటున్న నా భర్త బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిని ఒక్కసారి మీరందరు ఆశీర్వదిస్తే మేమింత కాలంగా పడ్డ కష్టం మీరు గుర్తించిన వారవుతారని, మీ అందరికి దండం పెట్టి, కొంగు పట్టి అర్థిస్తున్న ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటూ గ్రామాలలో మహిళలను నుదుట తిలకం దిద్దుతూ ఓట్లను అభ్యర్థించారు. మేము హుజూరాబాద్ నియోజకవర్గంలో మీ నీడలో... మీ అందరితో కలిసి జీవిస్తామని, మాకు ఎలాంటి వ్యాపారాలు లేవని, అక్కడో కాలు.. ఇక్కడో కాలు మోపడం మా వ్యక్తిత్వం కాదని, కారు గుర్తుకు ఓటు వేసి మీ ఆడబిడ్డను ఆశీర్వదించాలంటూ శాలినిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేసారు. కౌశిక్‌రెడ్డి గెలిచిన తర్వాత ప్రజల పక్షాన పిఎగా ఉంటూ నియోజకవర్గంలో అభివృద్ది పనులన్ని నేను దగ్గరుండి బాధ్యత తీసుకుంటాని శాలినిరెడ్డి పేరుపేరున ఒటర్లను ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, సీనియర్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారాయణ, కొండాల్‌రెడ్డి, వర్దినేని రవీందర్‌రావు, రావుల రాజలింగారెడ్డి లతో పాటు వేలాది మంది పాల్గొన్నారు.



## కల్వకుంట్ల కవిత సభ స్థలం ను పరిశీలించిన ఏసీపీ



**రామగిరి-ప్రభాతవార్త:** రామగిరి మండలం సెంటినరీకాలనీ లోని వాణీ సెకండరీ పాఠశాల గ్రౌండ్ ను శనివారం గోదావరి ఏసీపీ తుల శ్రీనివాసరావు పరిశీలించారు. ఈనెల ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ఎమ్మెల్సీ, టీబీజికేఎస్ గౌరవ అద్యక్షురాలు కల్వకుంట్ల కవిత, మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కు మద్దతుగా ప్రచారానికి వస్తున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ తుల శ్రీనివాసరావు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. వారి వెంట మంథని సీఐ గడిగొప్పుల సతీష్, రామగిరి ఎస్సై కటికే రవి ప్రసాద్, పురుషోత్తం దివ్య పాల్గొన్నారు.

# అధికారంలోకి రాగానే రైతులకు 24గంటలు ఉచిత విద్యుత్ అందిస్తాం

- మ్యానిఫెస్టో ద్వార ప్రజలకు మేలు చేస్తాం

- ఆరు గ్యారెంటీ పథకాలతో మహిళలకు అండగా ఉంటాం

- కాంగ్రెస్ మ్యానిపెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు



**మంథని - ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే మ్యానిఫెస్టో ద్వార ప్రజలందరికి అన్నివర్గాల వారికి పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని టిపిసిసి మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం మంథనిలో ఆయన 'ప్రభాతవార్త' తో మాట్లాడారు. కాం గ్రెస్ మ్యానిఫెస్టో ద్వార అన్ని వర్గాలవారికి మేలుచేసే విధంగా రూపకల్పన చేయటం జరిగిందన్నారు. దీనిలో రైతులకు, మహిళలకు, అగ్రభాగాన ప్రాముఖ్యత ఇవ్వటం జరిగిందన్నారు. అదేవిధంగా విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు అన్ని వర్గాల వారికి న్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ పార్టీ అభయాస్తం మా ్యనిఫెస్టోలో చేర్చటం జరిగిందన్నారు. ధరణి పోర్టల్ ద్వార రైతులుఅనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఒకరి భూమి మరోకరికి చేర్చటం లాంటివి ధరణి ద్వార జరిగాయని దీనిని ప్రక్షాళన చేసి భూ మాత పథకం ద్వార పూర్తిస్థాయిలో రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. రైతుబంధు పథకం రైతులతో పాటు కౌలురైతులకు వర్తింప చేసేవిధంగా చూస్తామని క్వింటాకుకు రూ.500 బోనస్ ప్రకటిస్తామన్నారు. అదేవిధంగా నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించటం జరిగిందన్నారు. ఆడబిడ్డల పెళ్లిల్లు చేసే సమయంలో వారికి లక్షరూపాయలతో పాటు తులం బంగారాన్ని కానుకగా అందిస్తామన్నారు. విద్యార్థులు గ్యారెంటీ కార్డు రూ.5లక్షల వరకు అందించటం జరుగుతుందని అన్నారు. అమరవీరుల కుటుంబాలకు నెలకు రూ.25వేల పెన్షన్ సౌకర్యం కల్పించటంతో పాటు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తాని తాము మ్యానిఫెస్టోలో చేర్చటం జరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ముంపు బాదితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని వారికి సరైన విధంగా పరిహారం అందిస్తామన్నారు. లక్ష కోట్లతో నిర్మాణం చేసి కుంగిపోయిన ప్రాజెక్టుపైన సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామన్నారు. అదేవిధంగా సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు మహాలక్ష్మి పథకం ద్వార ప్రతినెల మహిళలకు రూ.2,500, గ్యాస్ సిలెండర్ రూ. 500లకు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా, రైతు భరోసా పథకం ద్వార రైతుబంధు రూ.15వేలు, కౌలురైతులకు రూ. 12వేలు, గృహజ్యోతి పథకం ద్వార ప్రతి ఇంటి అవసరాలకు 200యూనిట్ల మేరకు ఉచిత విద్యుత్ అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇంటి పథకం ద్వార గృహనిర్మాణానికి రూ.5లక్షలు అందిస్తామన్నారు. యువవికాస పథకం ద్వార ఇంటర్ తరువాత ఉన్నత చదువులు చదివే ప్రతివిద్యార్థికి రూ.5లక్షలు విద్యాభరోసా కార్డును అందిస్తామన్నారు. చేయూతద్వార అసరా పెన్షన్ రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను తాము భగవద్గీత, ఖురాన్, బైబిల్ లాగా భావించి ముందుకు సాగుతామన్నారు. తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వార ఏలాంటి మేలు జరుగలేదని ప్రభుత్వ పథకాలు కేవలం బిఆర్ఎస్ కార్యకర్తలకే దక్కాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించి రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు

# జిల్లాలో కొత్తగా 25వేల మంది ఓటర్లుగా నమోదు

మొదటి పేజి తురువాయి..

శనివారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో 18 నుండి 19 సంవత్సరాల వరకు దాదాపు 5500 మంది, 20 నుండి 29 సంవత్సరాల వరకు 11 వేల మంది ఓటర్లు ఉన్నారని, అదేవిధంగా 587 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో భాగంగా కరీంనగర్ జిల్లాలతో పాటు జగిత్యాల, హన్మకొండ, సిద్ధిపేట జిల్లాల్లో కలిసిన మండలాలకు చెందిన వాటితో కలుపుకొని 1338 పోలింగ్ కేంద్రాలలో 651 పోలింగ్ స్టేషన్ల లోకేషన్లలో ఉన్నాయని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఒక బిఎల్ఓలను, ప్రతి పందిమంది బిఎల్ఓలకు ఒక బూత్ లెవల్ సూపర్‌వైజర్లను నియమించడం జరిగిందని, వారిపైన సూపర్‌వైజర్లు ఉంటారని పేర్కొన్నారు. నవంబర్ 3 నుండి 10వ తేదీ వరకు నిర్వహించిన అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా నిర్వహించిన నామినేషన్‌ల ప్రక్రియలో కరీంనగర్‌లో 38, చోప్పదండి 18, మానకొండూర్ 20, హుజురాబాద్ నియోజకవర్గంలో 33 మంది నామినేషన్లను స్వీకరించడం జరిగిందని, నామినేషన్ల తిరస్కరణల, ఉపసంహారణల అనంతరం నియోజకవర్గాల వారిగా కరీంనగర్‌లో 27, చోప్పదండి 14, మానకొండూర్ 10, హుజురాబాద్‌లో 22 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారని, వారికి గుర్తులను కేటాయింపు ప్రక్రియను కూడా పూర్తిచేసుకోవడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల వారిగా ఆయా నియోజకవర్గాల వారిగా ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తిచేసుకొని ఈవిఎం, వివిపాట్, సియులను పంపించడం జరిగిందన్నారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘన జరగకుండా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు కలిపి 15 ఎఫ్ఎస్టి, 12 ఎస్ఎస్టి, 12 విఎస్టి, 5 వివిటి, 23 ఎంసిసి, 4 ఎఈఓ, 4 అకౌంటింగ్ టీములు, 4 ఆడిట్ టీములు పనిచేస్తున్నాయని, మొగ్దుంపూర్, సిరిసేడు, రేణికుంట, ఆర్నకొండ, పరకాల ఎక్స్ రోడ్ల వద్ద ఇంటిగ్రేడెట్ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి కట్టుదిట్టంగా పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎక్సైజ్, పోలీస్ బృందాల ద్వారా దాదాపు 4 కోట్ల వరకు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఆదర్శ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 20 మహిళా, 4 పిడబ్ల్యూడి, 20 మోడల్, మొదటిసారి ఓటర్లు గుర్తించబడిన వారికొరకు 4 పోలింగ్ కంఏద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దివ్యాంగుల కొరకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాట్లను చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రానికి రాలేని 80 సంవత్సరాలు పైబడిన 644, 40 శాతం కన్నా ఎక్కువ వైకల్యం ఉన్న 373 మందికి, కోవిడ్ బాధితుల కొరకు హోం ఓటింగ్ సదుపాయాన్ని కల్పించడం జరిగిందని, అదేవిధంగా 179 మంది పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకోగా అందుకు అనుగునంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రచారాన్ని ఏ విధంగా కొనసాగించాలన్న ఖచ్చితంగా ముందస్తుగా అనుమతిని పొందాల్సి ఉంటుందని, నిబంధనల ఉల్లంఘనపై వచ్చే ప్రతి ఫిర్యాదుపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటర్లు వారి సందేశాల కొరకు 1950 నెంబర్‌కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని తెలపిఆరు. సివిజిల్ 174 ఫిర్యాదులు స్వీకరించగా అందులో 134 సరైన ఫిర్యాదులపై చర్యలు తీసుకోవడం జరిగిందని, మరో రెండు కేసులపై ఎఫ్ఐఆర్‌లను నమోదు చేయడం జరిగిందని తెలిపారు.



# కరోనా బారినపడిన వారి కోసం హోమ్ ఓటింగ్ సౌకర్యం

- జిల్లా ఎన్నికల అధికారి పమేల సత్పతి

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో 80 సంవత్సరాలు పైబడిన, 40 శాతం కన్నా ఎక్కువ వైకల్యం ఉన్న, కరోనా బాధితులు హోం ఓటింగ్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారి కొరకు నవంబర్ 22 నుండి 23 వరకు హోం ఓటింగ్ సదుపాయాన్ని కల్పించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో 80 సంవత్సరాలు పైబడి, 40 శాతం కన్న ఎక్కువ వైకల్యం కలిగి ఉండి, కోవిడ్ బారిన పడిన వారికోసం 12డి ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు ప్రత్యేక సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లాలో 80 సంవత్సరాలు పైబడి, 40 శాతం కన్న ఎక్కువ వైకల్యంతో ఉన్న, కరోనా బారిన పడిన వారికి ఓటింగ్ కొరకు 12 డి ద్వారా దరఖాస్తు చేసుకున్న 40 శాతం కన్న ఎక్కువ వైకల్యం కలిగి ఉన్న 373 మంది దివ్యాంగులు, 80 సంవత్సారాలు పైబడిన 344 మంది కొరకు హోటింగ్ కొరకు జిల్లాలో ఈనెల 22, 23, 24 తేదీలలో హోమ్ ఓటింగ్ జరుగుతుందని తెలిపారు. ఓటర్లకు బిఎల్ఓల ద్వారా పోల్ చిట్టీలను అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వాటితో పాటు ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల ఫోటో గుర్తింపు కార్డులలో ఎదైన ఒక ఒరిజనల్ ధృవీకరణలను పోలింగ్ కేంద్రానికి వెంట తెచ్చుకోవాల్సి ఒందిగా తెలిపాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లాలో పోలింగ్ కొరకు చేపట్టిన చర్యలను గురించి వివరించడంతో పాటు టెండర్ ఓటు వంటి వాటిపై అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్, బిఎస్పి పార్టీ ప్రతినిధి గాలి అనీల్ కుమార్, సిరిసిల్లా అంజయ్య, బీజేపీ పార్టీ ప్రతినిధి నాంపెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎం.మోహన చారి, ఎంఐఎం పార్టీ ప్రతినిధి సయ్యద్ బర్కత్ అలీ, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, ఒంటెల సత్యనారాయణ రెడ్డి, టీడీపీ పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ఎంటర్‌ప్రైజ్ ఎక్స్‌ప్లోరేషన్ వర్క్ షాప్



**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో బిబిఏ విద్యార్థినుల కోసం అవుట్‌బౌండ్ ట్రైనింగ్ అల్ఫోర్స్ ఎంటర్‌ప్రైజ్ ఎక్స్‌ప్లోరేషన్-2023 పేరిట నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ వి.రవీందర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేనేజ్‌మెంట్ విద్యార్థినులు అనుకొని క్లిష్టపరిస్థితులలో వచ్చే సవాళ్ళను ఎలా ఎదుర్కోవాలో, అలాగే బృంద కార్యక్రమాలలో సభ్యుల మధ్య సహకారం పెంపొందించడానికి, నాయకత్వ లక్షనాలను పటిష్టం చేసుకోవడానికి ప్రత్యక్ష అనుభవం ద్వారా తమ కాలేజీ విద్యార్థినుల కోసం శిక్షన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్ని తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్లు సుభాష్ తేజ్, బాలాజ్జి, చైతన్య, తిరుమల్ శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. సుభాష్ తేజ్ మాట్లాడుతూ.. అల్ఫోర్స్ యాజమాన్యం వారి విద్యార్థినుల కొరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం వారికి భవిష్యత్తులో చాలా ఉపయోగపడుతుందని, నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశ నుండే రూపొందించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోలి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్ రెడ్డి, బిబిఏ గ్రూప్ హెచ్ఓడి గుండా శ్రీనివాస్, అధ్యాపకులు, మేనేజ్‌మెంట్ విభాగం విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు, స్వయం పరిపాలన దినోత్సవం

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో నవంబర్ 14 బాలల దినోత్సవం వేడుకల సందర్భంగా వారం రోజులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. గతం వారం రోజులుగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను విజ్ఞాన విహార యాత్రలకు తీసుకెళ్లారు. వాటిలో భాగంగా విద్యార్థులు ఉజ్వల పార్కు రైల్వే స్టేషన్ ప్రియా పాల డెయిరీ, దేవాలయాలు సందర్శించడం జరిగింది. పాలను పాశ్చారైజేషన్ చేయు విధానము, వివిధ రకాల పాల ఉత్పత్తులు తయారీ విధానం, మిషనరీ పని చేయు విధానం గురించి డైయిరీ ఫాం యాజమాన్యం చాలా చక్కగా వివరించారు. అదేవిధంగా రైల్వే స్టేషన్‌లో రైళ్ల రాకపోకలు వాటి సిగ్నలింగ్ విధానము ఏ విధంగా పనిచేస్తుందో తెలుసుకున్నారు. ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా దేవాలయాలు సందర్శించి వాటి చరిత్ర కట్టడాల గురించి తెలుసుకున్నారు. చివరి రోజున అంటే శనివారం పదోతరగతి విద్యార్థులతో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి, విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ముగింపు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతిరోజు ఏ విధంగా బోధిస్తున్నారు. ఏ విధంగా క్రమశిక్షణ ఉంచుతున్నారు. వారి వారి అభిప్రాయాలు తెలియజేశారు. చివరగా పాఠశాల ప్రిన్సిపాల్ జన సునీత మనోహర్ రెడ్డి ప్రసంగాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా విద్యార్థులకు మిఠాయి పంపిణీ చేశారు.



# కరీంనగర్ వార్త

## ఒయాసిస్‌లో అధునాతన సంతానోత్పత్తి చికిత్సలు

- డాక్టర్ జిగ్నా తమగోండ్




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఒయాసిస్ ఫెర్టిలిటీ హాస్పిటల్‌లో అధునాతన సంతానోత్పత్తి చికిత్సలు నిర్వహిస్తున్నట్లు ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ జిగ్నా తమగోండ్ తెలిపారు. ఐవీఎఫ్ ద్వారా గర్భం దాల్చిన తల్లులను హాస్పిటల్‌లో సత్కరించారు. శనివారం కరీంనగర్‌లోని ఒయాసిస్ ఫెర్టిలిటీ బ్రాంచ్ హాస్పిటల్ ప్రెస్ మీట్ నిర్వహించి వివరాలు ఆమె వెల్లడించారు. సున్నా స్పెర్మ్ కౌంట్ ఉన్న పురుషులు పితృత్వాన్ని సాధించడంలో మైక్రోటిస్(మైక్రోసర్జికల్ టెస్టిక్యులర్ స్పెర్మ్ ఎక్స్‌ట్రాక్షన్) వంటి అధునాతన పద్ధతులను అందిస్తున్నామని డాక్టర్ జిగ్నా తమగోండ్ తెలియజేశారు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్న కాబోయే తల్లులందరికీ అభినందనలు తెలిపారు. ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్ అనేది ఒక అధునాతన సాంకేతికత అన్నారు. ఇది క్యాన్సర్‌తో బాధపడుతున్న మహిళలకు ఎంతో ఉపయోగకరమన్నారు. సంతానోత్పత్తిని కాపాడుకోవడానికి, తర్వాత గర్భం దాల్చడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. పీజీటీ(ప్రీ ఇంప్లాంటేషన్ జెనెటిక్ టెస్టింగ్), ఈఆర్ఏ(ఎండోమెట్రియల్ రిసెప్టివిటీ ఆర్రే) ద్వారా ఐవీఎఫ్ సక్సెస్ రేటును మెరుగుపరుస్తున్నామని తెలిపారు. గర్భస్రావవం ప్రమాదాన్ని తగ్గిస్తున్నామని చెప్పారు. నిశ్చల జీవనశైలి, నిద్రలేమి, ఊబకాయం, ఆలస్యమవుతున్న మాతృత్వం, పీసీఓఎస్ తదితర కారణాల వల్ల వంధ్యతం క్రమంగా పెరుగుతోందని తెలిపారు. వంధ్యత్వాన్ని అధిగమించి తల్లిదండ్రులుగా మారవచ్చున్నారు. 2009లో ప్రారంభమైనప్పటి నుంచి ఒయాసిస్ అంతర్జాతీయ అనుభవం కలిగిన అనుభవజ్ఞులైన వంధ్యత్వ నిపుణుల బృందం నేతృత్వంలోని అధిక నాణ్యత సేవల ద్వారా అధిక విజయాలతో అద్భుతమైన ఖ్యాతిని పొందిందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, జార్ఖండ్, గుజరాత్, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘఢ్, ఒడిశా రాష్ట్రాలలో 33కు పైగా కేంద్రాలకు విస్తరించి ఉందన్నారు. అనంతరం కరీంనగర్ డిఎంహెచ్ఓ డాక్టర్ లలితా దేవి మాట్లాడుతూ.. సంతానం కోసం వచ్చే మహిళలకు నాణ్యమైన వైద్యం తక్కువ ఖర్చుతో అందించాలన్నారు. ఎక్కువ మందికి సంతాన ప్రాప్తి కలిగించిన ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒయాసిస్ ఫెర్టిలిటీ హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది, ఐవీఎఫ్ సక్సెస్ అయిన దంపతులు పాల్గొన్నారు.

## బినారిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో అచీవర్స్ విద్యార్థుల చోటు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో శనివారం విద్యార్థులు ఏకధాటిగా 40 నిమిషాలు తెలంగాణ జానపదాలపై నృత్యాలు చేసి బినారిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సాధించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మొట్టమొదటగా తెలంగాణ జానపద గేయాలపై ఏకధాటిగా 40 నిమిషములు 220 విద్యార్థులు నృత్యాలు చేసి ఘనత సాధించిన తొలి పాఠశాలగా అచీవర్స్ విద్యార్థులు బినారిస్ బుక్ ఆఫన వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారని తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం బాలల దినోత్సవంలో భాగంగా ఒక విభిన్నమయిన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం మన తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, ఈ ఘనత సాధించిన తొలి పాఠశాలగా గుర్తింపు పొందడం ఎంతో గర్వకారణం అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి తెలంగాణ జానపదోత్సవ్, బినారిస్ బుక్ వరల్డ్ రికార్డ్ తరుపున డాక్టర్ రాజేష్ కుమార్, జి.రజని రెడ్డి వచ్చి ఈ రికార్డ్‌ను ధ్రువీకరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బినారిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికేట్, అవార్డును పాఠశాల డైరెక్టర్ సిహెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సిహెచ్. పల్లవిలకు ప్రధానం చేసి అభినందించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.



## సమస్యాత్మక గ్రామాలలో.. పోలీస్ స్పెషల్ యాక్షన్ టీంల ఫ్లాగ్ మార్చ్‌లు, తనిఖీలు..

### ఎన్నికల నియమావళిపై.. ప్రజల్లో అవగాహన..

### ఎంసిసి ఉల్లాఘిస్తే కఠిన చర్యలు తప్పవు.. పోలీసుల హెచ్చరికలు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న దృష్ట్యా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తుగా భద్రత చర్యలు చేపడుతున్నారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలలో శనివారం నాడు పోలీసులు, స్పెషల్ యాక్షన్ టీంల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్, తనిఖీలు చేపట్టామని, కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహాంతి విలేకరులకు తెలిపారు. ఈ చర్యల్లో భాగంగా మండలంలోని కనుకులగిద్దె, జూపాక, కందుగుల గ్రామాలు సమస్యాత్మక గ్రామాల జాబితాలో ఉండడంతో స్పెషల్ యాక్షన్ టీం, సివిల్ పోలీసులతో గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్, తనిఖీలు, అవగాహన సదస్సులు నిర్వహించారు. గతంలో ఎన్నికల సమయంలో జరిగిన పలు సంఘటనలను ఆధారంగా చేసుకుని, సమస్యాత్మకమైన, సున్నితమైన ప్రాంతాలుగా గుర్తించబడి, రాబోయే రోజులలో ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు శాంతి భద్రతలకు, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే అవకాశం ఉన్నటువంటి పలు గ్రామాలలో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించి, ప్రజల్లో ఎన్నికల ప్రవర్తన నియామావళిపై అవగాహన కార్యక్రమం కల్పించడంతో పాటు ఈ గ్రామాలలో ఉన్నటువంటి పాత నేరస్తులు, రౌడిషీటర్లను, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కల్పించే వ్యక్తులను సమావేశపర్చి ఆయా గ్రామాలలో ప్రజల సమక్షంలో ఎన్నికల ప్రక్రియకు విఘాతం కల్గించే చర్యలకు పాల్పడితే ఎన్నికల ప్రవర్తన నియామవళి ఉల్లంఘన కింద కఠినమైన కేసులు నమోదు చేస్తామని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు పాత నేరస్తులను ఇప్పటికే సంబంధిత అధికారుల ముందు బైండోవర్ చేసామని, నియమావళి ఉల్లంఘించినట్లయితే పూచికత్తు, సొమ్ము జప్తు చేయబడుతుందని, ఆవసరమైతే జైలు శిక్ష కూడా విధించబడేలా చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారుల తెలిపారు. నిష్పక్షపాతంగా పూర్తి పారదర్శకతతతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేసేలా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ ముగిసేలా పోలీసులు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ రమేష్, హెడ్ కార్టర్ స్పెషల్ యాక్షన్ టీం అధికారులు, పోలీసులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.








## ఎమ్మార్పీఎస్ జాతయిా సమావేశానికి తరలిన జిల్లా నాయకులు



**కోరుట్ల, ప్రభాతవార్త**
హైదరాబాద్‌లోని క్లాసిక్ గార్డెన్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో శనివారం నిర్వహిస్తున్న ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్, జాతీయ అత్యవసర సమావేశానికి కేంద్ర మంత్రి అమిత్‌షా హాజరుకావడంతో ఈ సమావేశానికి జిల్లాలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంజెఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు తరలివెళ్లారు. కోరుట్ల, మెట్‌పల్లిల నుండి బంగారు ప్రమోద్, దయ్యాల హన్మంతు, శనిగర వినోద్, లింగంపల్లి నరేష్, జాగర్ల నరేష్, జాగర్ల మహేష్, నల్ల వినయ్, సుద్దాల అశోక్‌లు వెళ్లారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో చేరిక

**కోరుట్ల, ప్రభాతవార్త**
కాంగ్రెస్ అభ్యర్థిగా జువ్వాడి నర్సింగరావు టికెట్ కేటాయించడంతో అభ్యర్థి తమకు నచ్చకపోవడంతో పట్టణానికి చెందిన జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ సోగ్రాభీ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎఆర్.అక్బర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పోస్ట్ ద్వారా రాజీనామా పత్రాలను పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీడీ వ్యాపారవేత్త నయిాం, పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, మైనార్టీ అధ్యక్షుడు ఫహీం, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కరాటే పోటీలో లిటిల్ జీనియస్ విద్యార్థినికి బంగారు పతకం



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**
కరీంనగర్‌లోని అంబేడ్కర్ స్టేడియంలో ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించగా, ఈ పోటీల్లో సుమారు 15వందల మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ టోర్నమెంట్‌లో లిటిల్ జీనియస్ హైస్కూల్ విద్యార్థినీ ఐ.మధురిమ కటాస్ విభాగంలో బంగారు. కుస్తీ పోటీల్లో కాంస్య పథకం సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆడవాళ్లకు భద్రత లోపించిందని, ఈ తరుణంలో బాలికలు స్వీయ రక్షణ కోసం కరాటే, కుస్తీవంటి పోటీల్లో పాల్గొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. పతకాలు సాధించిన మధురిమను పాఠశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, వినోద, డైరెక్టర్ రాజు, అడ్వైజర్ కటుకం శంకర్, ఉపాధ్యాయులు అభినందించారు.

## పాలకులకు గుణపాఠం చెప్పేవిధంగా ఓటును వాడుకోవాలి

**-తెలంగాణ ఎన్నికలలో ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం..**

**-ప్రజా ఉద్యమాల ప్రముఖుల పిలుపు**

**మల్హర్‌రావు, నవంబర్ 18, ప్రభాతవార్త**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మల్హర్‌రావు మండలం కొయ్యూరులో ప్రజా సంఘాల నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రజాసంఘాల నాయకులు పీక కిరణ్, అక్కల బాపు మాట్లాడారు. లక్షలాది ప్రజల ప్రజాస్వామిక పోరాటం ద్వారా ఏర్పడిన తెలంగాణ ఉద్యమ అకాంక్షలను కాలరాసి, నిరంకుశ పాలనతో, అవినీతితో ప్రజల వనరులను దోపిడీ చేస్తూ, విద్యార్థులను, నిరుద్యోగ యువతను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీని రాష్ట్ర పైరులు గట్టిగా వ్యతిరేఖించాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉండాలంటే ప్రజలు పాలకులకు గుణపాఠం చెప్పేవిధంగా ఎన్నికలలో తమ ఓటును వాడుకోవాలని ప్రజా ఉద్యమాల ప్రముఖులు పిలుపునిచ్చారు. లక్ష కోట్లకు పైగా ఖర్చు పెట్టిన తర్వాత తప్పు డిజైన్ వలన కాళేశ్వరం ప్రాజెక్టు ఫ్లిల్లర్లు కూలడం, 22లక్షలు ఉన్న కౌలు రైతులను గుర్తించకూడదన్న మొండి వైఖరి, టిఎస్‌పిఎస్‌సి నిర్వాకం, టీచర్లు మొదలుకొని అన్ని ప్రభుత్వ విభాగాలలో పోస్టులు ఖాళీగా పడి ఉండటం, వేలాది స్కూళ్లు బందుపడటం, రెండు బెడ్రూమ్ ఇండ్లు, దళిత బంధు, దళితులకు మూడెకరాల భూమి వంటి అనేక స్కీంల వైఫల్యం, కుటుంబాలను ధ్వంసం చేస్తున్న మద్యం, ఇవన్నీ ప్రభుత్వం యొక్క



పాలనా వైఫల్యాలకు ముఖ్యమంత్రి ఏకపక్ష ధోరణీకి పరాకష్టా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని విమర్శించే ప్రజాసంఘాలను, ప్రతిపక్షాలను గొంతు నొక్కి అధికారులను నిపుణులను కూడా మాట్లాడినివ్వకుండా నిర్బంధ పూరిత వాతావరణంతో రాచరిక తరహా పరిపాలన కొనసాగుతున్నట్లు ఆరోపించారు. ఈకార్యక్రమంలో కర్ణాటక సమ్మయ్య, లింగమల్ల సడవలి రావు, మారుపెల్లి మల్లేష్, వావిలాల లక్ష్మణ్, సల్లగురుగుల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల్లో గ్యారంటీ పథకాల అమలు

**మహాముత్తారం, నవంబర్ 18, ప్రభాతవార్త**
మండలంలోని కోనంపేట గ్రామంలో సీనియర్ నాయకులు మడప సమ్మయ్య, వార్డు మెంబర్ మడప పోచయ్య ఆధ్వర్యంలో ప్రజలకు తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. కోనంపేట గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, మాజీ జడ్పీటీసీ చీడం బాపు, సీనియర్ నాయకులు మహాముత్తారం మాజీసర్పంచ్ తాటి లచ్చయ్య గౌడ్, మహాముత్తారం గ్రామశాఖ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, సీనీయర్ నాయకులు తాటి పోచయ్య, గజ్జల తిరుపతి, బుర్రి నరసయ్య, చిటూరి అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు రజాకర్, సేవపూరి రాజు, పుట్టల దేవేందర్ పాల్గొన్నారు.



## ఓటరు స్లిప్‌లు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 18 ః**



ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శనివారం పినపాక నియోజకవర్గంలోని మణుగూరు పట్టణం, మున్సిపాలిటీలో ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్, ఓటర్ గైడ్‌ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో దూకుడు పెంచిన బిజెపి

### విజయం దిశగా ప్రచారంలో దూసుకుపోతున్న వికాస్

### బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

**వేములవాడ, ప్రభాతవార్త.**

మరో పది రోజుల్లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందేందుకు వేములవాడ నియోజక వర్గంలో బిజెపి దూకుడు పెంచింది. బిజెపి అభ్యర్థి చెన్నమనేని వికాస్ తనదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రచారంలో ప్రజలు వికాస్‌కు ఇచ్చిన ఆశీర్వాదాలను చూస్తే గెలుపు సునాయాసమని అనిపిస్తోంది. బిజెపి అభ్యర్థి చెన్నమనేని వికాస్ శనివారం వేములవాడ మండలం నమిలి గుండుపల్లి, వట్టెంల, తుర్కాశినగర్, ఫాజిల్ నగర్, నూకల మర్రి గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ప్రజలు ఆయనకు జేజేలు పలికారు. ప్రతి గ్రామంలో డప్పు చప్పులతో మంది మార్బలంతో నడుచుకుంటూ ప్రజలతో మమేకమై ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి వికాస్ రావు మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాలకు మోడీ సారథ్యంలో న్యాయం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సిలిండర్ కావాలంటే రోజుల తరబడి ఎదురు చూసేది బిజెపి ప్రభుత్వం వచ్చాక ఫోన్ ద్వారా బుక్ చేసుకుంటే ఇంటికే సిలిండర్ వస్తుందని అన్నారు. మోడీ హయాంలో వందే భారత్ రైళ్లు, అత్యాధునిక విమానశ్రయాలు, మెరుగైన రోడ్ల నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. నవంబర్ 30న జరిగే వేములవాడ నియోజక వర్గ శాసన సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా కమలం పువ్వు గుర్తురుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ఒక అన్నలా, తమ్ముడిలా ఈ నియోజక వర్గ అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రూరల్ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, ప్రజలున్నారు.



# సోషల్ మీడియాతో విషం కక్కుతున్న కాంగ్రెస్ పార్టీ

### ఓటమి భయంతో ఆంధ్ర నాయకులతో కలిసి విష ప్రచారం చేస్తున్నారు

### రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ తీవ్ర ఆరోపణలు




**గోదావరిఖని, ప్రభాతవార్త.**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ ఓటమి భయంతో ఆంధ్ర ప్రాంత తెలుగుదేశం నాయకులతో కలిసి సోషల్ మీడియా వేదికగా తనపై విషయం కక్కుతున్నాడని బిఆర్ఎస్ అభ్యర్థి, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్ర ఆరోపణలు చేశారు. స్థానిక ప్రధాన చౌరస్తా సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఇక్కడ పోటీ చేసిన అభ్యర్థులు పార్టీలు వేరైనా అన్నదమ్ముల్లా హుందాగా ప్రచారం చేసుకునే వారని, తాము గెలిస్తే చేయనున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించే వారని అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న మక్కాన్‌సింగ్ ఆంధ్రప్రదేశ్ విజయవాడలోని టిడిపి యువజన నాయకుడు నాగ శ్రావణ్ కిలారు సంస్థ పాలిటిక్స్ ఫర్ ఇంపాక్ట్ ద్వారా జిడికె డిజర్వ్స్ బెటర్ పేరిట ఫేస్ బుక్ వాల్‌పై మార్ఫింగ్ చేసిన తన ఫొటోలను నీచమైన కామెంట్స్, పాటలతో పోస్ట్ చేయిస్తున్నాడని ఆరోపించారు. వారికి మక్కాన్‌సింగ్ ఐడి, మెయిల్‌తో పేమెంట్స్ పంపిస్తున్నారని అన్నారు. న్యూస్ ఏజెన్సీ ద్వారా ఎవరైనా తనకు సంబంధించిన ప్రచారం చేసుకోవచ్చు గానీ,ఆ ఫేస్ బుక్ వాల్‌పై ఆయన ఫొటోలు, మేనిఫెస్టో కన్నా మార్ఫింగ్ చేసిన తన ఫొటోలు, కామెంట్లను మాత్రమే పోస్టు చేస్తున్నారని అన్నారు. వాటిని కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ తన అనుచరులతో షేర్ చేయిస్తూ నిధార ఆరోపణలతో ఉద్యమకారుడినైన తన క్యారెక్టర్‌పై బురద జల్లి, ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నాడని అన్నారు. మాస్క్‌లు ధరించిన కొందరు ప్రాంతేతరులు, గుర్తు తెలియని వ్యక్తులు చౌరస్తాలో, రద్దీ ప్రాంతాలలో తనపై దుష్ప్రచారం చేసే కరపత్రాలు పంచడం, ఫ్లెక్సీలు కట్టారని తెలిపారు. రాజకీయ నాయకుడంటే ప్రజల మనసులు గెలవాలి, ప్రజల అభిమానం పొందాలి, మెప్పు పొందాలి గెలవాలి, అంతేగానీ నిరాధార ఆరోఫనలతో దుర్మార్గమైన కుట్రలకు పాల్పడటం అనైతికమని ఆయన అన్నారు. శాంతియుతమైన ఈ ప్రాంతంలో చిచ్చు పెట్టే కుట్రల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, కార్యకర్తలు సంయమనం పాటించాలని అన్నారు. ప్రతి ఇంటికి అందుతున్న ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, ముఖ్యమంత్రి కెసిఆర్ రూపొందించిన ప్రజా రంజక మేనిఫెస్టో,తాను చేసిన అభివృద్ధి పనులే తనను భారీ మెజారిటీతో మరోమారు గెలిపించబోతున్నాయని అన్నారు. అనంతరం బిజెపి జిల్లా నాయకులు రాచకొండ కోటేశ్వర్, నర్సింగ్‌లు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ విలేకరుల సమావేశంలో రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిటి.స్వామి, కౌశిక హరి, గోపు అయిలయ్య యాదవ్, తానిపర్తి గోపాల్ రావు, నడిపల్లి మురళీధర్ రావు, చెరుకు బుచ్చిరెడ్డి, తోడేటి శంకర్ గౌడ్, అచ్చవేణు, జక్కుల తిరుపతి, సింహాచలం రత్నాకర్, చల్లగురుగుల మొగిలి తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## బిజెపి అభ్యర్థికి మద్ధతుగా ప్రచారం



**చందుర్తి, ప్రభాతవార్త.**

వేములవాడ నియోజక వర్గ బిజెపి అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావుకు మద్ధతుగా చందుర్తి మండల కేంద్రంలో బిజెపి నాయకులు శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ వికాస్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వెనుకబడిపోయిన వేములవాడ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని అన్నారు. గ్రామాల్లో యువకులు, మహిళలు బిజెపిని పెద్ద ఎత్తున ఆదరిస్తున్నారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సిరికొండ శ్రీనివాస్, పొంచేటి రాకేష్, సిర్రం తిరుపతి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చివరికి న్యాయమే గెలిచింది



**చందుర్తి, ప్రభాతవార్త.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా జైల్లో పెట్టి ఇబ్బందులకు గురి చేయగా, న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడంతో చివరికి న్యాయమే గెలిచిందని చందుర్తి మండల టిడిపి నాయకులు లింగంపల్లి వెంకటి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో శనివారం టిడిపి నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. మచ్చ లేని మనిషి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి జగన్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, భవిష్యత్‌లో జగన్ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి, సంబురాలు జరిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# శుభోదయ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా డిఈవోగా మృదుల, ఎంఈఓగా అశ్విత, ప్రిన్సిపాల్‌గా సాగర్, కరస్పాడెంట్‌గా అశ్వితలు వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా మారి పిల్లలకు విద్యను బోధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్, ఉపాధ్యాయులు పద్మశ్రీ, సరిత, వాణి, కీర్తన, శ్యామల, సుస్మిత, శిరీష తదితరులున్నారు.




# జగ్గాసాగర్‌లోని రెండు ఆలయాల్లో దొంగతనం

**మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :**

మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్‌లోని సాయిబాబా, రాజరాజేశ్వర స్వామి ఆలయాల్లో శనివారం తెల్లవారు జామున చోరి జరిగింది. ఇట్టి రెండు ఆలయాల్లో అట్టి దొంగ హుండీలను పగులగొట్టి...భక్తులు వేసిన కానుకలను, దాదాపు రూ.ఒక లక్ష వరకు ఎత్తికెళ్ళినట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. కాగా దొంగతనంకు సంబంధించిన విజువల్స్ ఆలయాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఇట్టి ఘటనపై ఆలయ నిర్వహకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటన స్థలాలను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# విద్యార్థులకు అస్వస్థత

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 18 ః**

మండలంలోని అరుంధతీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు శనివారం మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత అస్వస్థతకు గురయ్యారు. భోజనం చేసిన అనంతరం విద్యార్థులకు వాంతులు కావడంతో ఉపాధ్యాయులు వెంటనే వారిని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఫుడ్ ఫాయిజన్‌తోపాటు అపరిశుభ్రమైన త్రాగు నీరు కారణంగా వాంతులు అయినట్లు చికిత్స తర్వాత వారి ఆరోగ్యం పరిస్థితి నిలకడగా ఉండటంతో విద్యార్థులను ఆసుపత్రి నుండి ఇంటికి పంపించినట్లు తెలిపారు.



# సరస్వతి విద్యానికేతన్‌లో బాలల దినోత్సవ వేడుకలు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండలం మండేపల్లి సరస్వతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జవహార్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొక్కుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.



## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

**తిమ్మాపూర్‌కు ఈనెల 20న రానున్న సీఎం కేసీఆర్**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు**

**మానకొండూర్, ప్రభాతవార్త :**
మానకొండూర్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని సుడా క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మానకొండూర్ నియోజకవర్గంలోని తిమ్మాపూర్ మండలం శ్రీచైతన్య కళాశాలలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఈనెల 20న ఉదయం 10గంటలకు రానున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ఈ మహాసభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించనున్నారని తెలిపారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నియోజవర్గంలో చేసిన అభివృద్ధి, ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసే ముఖ్యమంత్రి కేసీఆర్ మూడవసారి బిఆర్ఎస్ అభ్యర్థిగా రసమయి బాలకిషన్‌కు టికెట్ కేటాయించడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు బిఆర్ఎస్ కార్యకర్తలు,



నాయకులు, రైతులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభకు మానకొండూర్ నియోజకవర్గంలో నుండి సుమారు 50వేల మంది తరలిరానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు దేవా సతీష్‌రెడ్డి, రోడ్డ పృథ్వీరాజ్, గోపాల్‌రెడ్డి, రుద్రారం సాయికుమార్, పిట్టల మధు, సామ్‌సన్, సందీప్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, గంగుల రవి, రఘు, నెల్లి శంకర్, రాకేష్, శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



చొప్పదండి వార్త

## ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

**-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**



**మల్హర్‌రావు, నవంబర్ 18, ప్రభాతవార్త**
మండలంలోని కొండం పేట గ్రామంలో శనివారం కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి ఆధ్వ ర్యంలో ప్రజలకు ఎన్నికల గురించి అవగాహన సదస్సు ను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వాడుకోవాలని, ఎలాంటి గొడవలు చేయకుండా శాంతిభద్రతలకు భంగం కలగకుండా ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఏదైనా గోడవలు జరిగినట్లయితే పోలీసులు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని ప్రజలను హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ కవ్వంపల్లి సమక్షంలో భారీ చేరికలు

**లక్ష్మీపూర్ సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డుసభ్యులు.150మంది యువకుల చేరిక**

**కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ**

**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



**మానకొండూర్, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామసర్పంచ్ తుమ్మల అర్చనభగవాన్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఉప్పు పద్మరవీందర్, వార్డు సభ్యులు చుక్క రజితశ్రీనివాస్, మంద ఆదిరెడ్డి, రాపాక అశోక్, గుంటి శేఖర్, ఆసరి విజయశంకర్, కాలువ రాజమ్మ, యువకులు సుమారు 150మంది వివిధ కులసంఘాల నాయకులు బిఆర్ఎస్ నాయకులు పార్టీని వీడి ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, గ్రామశాఖ అధ్యక్షుడు ఎడ్ల సతీష్, ఎడ్ల బద్రయ్య, ఎడ్ల శ్రీధర్, రాపాక శుభాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో మానకొండూర్ కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో శనివారం చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్,పాలకవర్గం, గ్రామ యువకులకు డాక్టర్ కవ్వంపల్లి కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని భావిస్తూ పలువురు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటిని నెరవేరుస్తామని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారి, మండల నాయకులు ఎడ్ల సత్యనారాయణ, శ్రీనివాస్, రాపాక రాజేశ్వర్, దేవేందర్, సుక్క రాజమల్లు, బండారు సంపత్, ఎడ్ల రాజిరెడ్డి, కొట్టె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ క్లాసులు వాయిదా

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 18 ప్రభాతవార్త :**
కేయూ సెంటర్‌ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న తరగతులు ముందుగా ప్రకటించిన విధంగా డిసెంబరు 1 కాకుండా డిసెంబరు 11నుంచి ప్రారంభమై జనవరి 19 వరకు (40రోజులు) జరుగుతాయని, యూనివర్శిటీ విద్యార్థులు రూ.1000, ఇతర విద్యార్థులు, గృహిణిలు రూ.1500చెల్లించి దరఖాస్తు ను ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో ఇంగ్లీష్ విభాగంలో సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ కార్యాలయంలో డిసెంబరు 8వ తేదీలోపు సమర్పి ంచాలని, మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చు నని, సెంటర్ ఫర్ ఇంగ్లీష్, లాంగ్వేజ్ టీచింగ్ సంచాలకురాలు డాక్టర్ ఆర్.మేఘనరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆరు గ్యారంటీలకు వారెంటీ లేదు



**-ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి చల్లా జ్యోతి**

**పరకాల, నవంబర్ 18, ప్రభాతవార్త**
కాంగ్రెస్ పార్టీవి అడ్రస్ లేని పథకాలు అని, వారెంటీలేని పథకాలను నమ్మొద్దని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి జ్యోతి అన్నారు. శనివారం నియోజకవర్గంలోని ఆత్మకూర్‌లో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి చల్లా జ్యోతి పాల్గొన్నారు. మహిళ నేతలతో కలిసి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి జ్యోతి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం సహకరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అడ్రస్ లేని ఆరు గ్యారంటీ పథకాలను ప్రకటించిందన్నారు. వ్యారెంటీ లేని గ్యారెంటీ పథకాలను నమ్మొద్దని కాంగ్రెస్ మోసానికి బుద్ది చెప్పాలన్నారు. గతంలో ఎన్నడూ జరగని అభివృద్దిని తొమ్మిదిన్నర ఏండ్లలో చేసి చూపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్దిలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. ప్రజల శ్రేయస్సు కు, రాష్ట్రాభివృద్దికి ఎంతో ముందుచూపు ఆలోచనతో సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని వివరించారు. ప్రజా సంక్షేమ పథకాలు, పరకాల అభివృద్ధి ఎవరూ చేశారో ప్రజలకు తెలుసని అన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్దిని సాధించా లంటే ఎమ్మెల్యేగా ధర్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. గడపగడపకు వెళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిం చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మహిళ నాయకురాళ్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

**- సిపిఐ జిల్లా సమితి సమావేశంలో చాడ వెంకట్‌రెడ్డి**

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో సిపిఐ ఎన్నికల అవగాహన పెట్టుకుందనిర పొత్తు ధర్మాన్ని పాటిస్తూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ జిల్లా సమితి సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు వాతావరణం అనుకూలంగా ఉందని, ప్రజా సమస్యలు పట్టని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. నియోజకవర్గాల్లో పోటి చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులు సమన్వయంతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపులో సిపిఐ ప్రధాన భూమి పోషించిందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళపెల్లి శ్రీనివాసరావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రెబిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, ఆద శ్రీనివాస్, మారుపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల మేనిఫేస్టోలో పెట్టడం హర్షనీయం

**ప్రభాతవార్త- సుబేదారి:**
వికలాంగుల సమస్యలను కాంగ్రెస్ పార్టీ మేనిఫేస్టోలో చర్చించినందుకు నాయిని రాజేందర్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపిన వికలాంగుల రాష్ట్ర విభాగం నాయకులు. హన్మకొండలోని విశాల్ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షులు బొట్ల సురేష్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వికలాంగుల పెన్షన్ రూ. 4వేల నుండి 6వేల బ్యాక్ లాగ్ ఉద్యోగాలు, 2016 వికలాంగుల చట్టం పకడ్బందీగా అమలు, వికలాంగులకు బస్సుఫ్రీ, మరిన్ని అంశాలు చెర్చించినందుకు వికలాంగుల విభాగం రాష్ట్రనాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు శంకర్‌నాయక్, జిల్లా సోషల్‌మీడియా ఇంచార్జి కీర్తి రాజు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను నిర్వహించుకోవాలి : విపుల్ కుమార్

*బీబీనగర్, నవంబర్ 18 ప్రభాతవార్త*



మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను శనివారం భువనగిరి, ఆలేరు నియోజవకర్గం పోలీస్ పరిశీలకులు విపుల్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా పలుచోట్ల ప్రజలతో మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ, ఎస్ఐ యుగేందర్ తదితరులున్నారు.

## మున్నూరు కాపు భవన నిర్మాణానికి శంఖుస్థాపన

*బీబీనగర్, నవంబర్ 18 ప్రభాతవార్త*



మండంలంలోని కొండమడుగు గ్రామంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మీసాల నరసింహా ఆద్వర్యంలో మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణానికి శనివారం శంఖుస్థాపన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంకూరి సత్తయ్య, జల్లి అంజయ్య, పద్మ, రాజయ్య, తోట సత్తయ్య, పోడిశెట్టి గోపాల్, యూత్ సభ్యులు పద్మ, చరణ్ రాజ్, జల్లి అభిలాష్, సాయిరాం, తోట హరిక్రిష్ణ, పద్మ, సాయి తదితరులున్నారు.

## నాటుసారాయి పట్టివేత

*డిండి, నవంబర్ 18, ప్రభాతవార్త*

అక్రమంగా నాటుసారాయిని తయారీ చేస్తున్న ఓ వ్యక్తిని పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసినట్టు డిండి ఎస్ఐ దేరంగుల సైదులు తెలిపారు. ఈమేరకు ఎస్ఐ అందించిన వివరాల ప్రకారం శనివారం సాయంత్రం ఆరుగంటల ప్రాంతంలో ఎన్నికల విధులలో ఉన్న ఫ్లయింగ్ స్క్వాడ్‌టీమ్‌లు బురాన్‌తండాలో విధులు నిర్వహిస్తున్న క్రమంలో జేర్పుల క్రిష్ణ అనే వ్యక్తి ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నాటుసారాయి తయారు చేస్తుండగా అతనిపై దాడి చేసి ఐదు లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకొని అతన్ని డిండి పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ దేరంగుల సైదులు వివరించారు.

## గడ్డం అమృతమ్మ మృతి బాధాకరం

-కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి

*చింతపల్లి ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం వర్కాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి మాతృమూర్తి గడ్డం అమృతమ్మ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండిర్ కమిటీ చైర్మన్, చింతపల్లి జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం వర్కాల గ్రామంలో ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఎన్నికల కౌంటింగ్‌కు సిద్ధంగా ఉండాలి





### జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*

శాసన సభ సాధారణ ఎన్నికల కౌంటింగ్‌కు సంసిద్ధంగా ఉండాలని కౌంటింగ్ సూపర్వైజర్‌లు, కౌంటింగ్ అసిస్టెంట్ లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్లో కౌంటింగ్ సూపర్ వైజర్‌లు,కౌంటింగ్ అసిస్టెంట్‌లకు ఎన్నికల కౌంటింగ్‌పై ఉదయం, మధ్యాహ్నం రెండు విడతల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆరు శాసనసభ నియోజకవర్గాలైన నల్లగొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, నకిరేకల్, మునుగోడు, దేవరకొండ నియోజక వర్గాలకు డిసెంబర్ 3న మిర్యాల గూడ రోడ్డు తిప్పర్తి మండలం అని శెట్టి దుప్పలపల్లి పరిధిలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాములలో ఎన్నికల కౌంటింగ్ నిర్వహించ నున్నట్లు తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకుఎన్నికల కౌంటింగ్ మాన్యువల్ పై పూర్తి అవగాహనను ఏర్పరచుకొని పకడ్బందీగా పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా, నిష్పక్ష పాతం గాఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వహించాలన్నారు. కౌంటింగ్ కేంద్రంకు కౌంటింగ్ సిబ్బంది ఉదయం 6 గంటలకు రిపోర్ట్ చేయాలన్నారు. కౌంటింగ్ డిసెంబర్ 3న ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. మొదటపోస్టల్ బ్యాలట్ ఓట్లను లెక్కించాలని, పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రారంభించిన 30 నిమిషాలకు ఈవీఎంల లెక్కింపు చేపట్టాలన్నారు. ఈవీఎంల లెక్కింపు అనంతరం రిటర్నింగ్ అధికారి డ్రా ద్వారా ఎంపిక చేసిన ఐదు పోలింగ్ కేంద్రాల వీవీప్యాట్ స్లిప్పులను లెక్కించాలన్నారు. ఈవీఎం లను లెక్కించే సమయంలో ఏదేని కంట్రోల్ యూనిట్‌లో రిజల్ట్ రానట్లయితే సంబంధిత పోలింగ్ కేంద్రానికి సంబంధించిన వీవీప్యాట్ స్లిప్పులను లెక్కించాలన్నారు. పోలింగ్ కేంద్రం వారీ కౌంటింగ్ రిజల్ట్ ను ఫారం 17సి పార్ట్-2 నందు నమోదు చేయాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌లను ఏ విధంగా లెక్కించాలి, ఈవీఎం మెషిన్లలోని కంట్రోల్ యూనిట్ ద్వారా కౌంటింగ్ ప్రక్రియపై విధివిధానాలను వివరించారు. ఎన్నికల కౌంటింగ్‌లలో తుది నిర్ణయం ఆర్వోల దేనన్నారు. శిక్షణలో భాగంగా ఎన్నికల కౌంటింగ్ ఈవీఎం మిషన్ల ద్వారా ఏ విధంగా లెక్కించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడంతో పాటు వివిధ ప్రొఫార్మాలపై, అనెక్స్యూర్లపై, ఫామ్ 17 సి లోని అంశాలపై సమగ్ర వివరాలను వివరించి సిబ్బంది సందేహాలను నివృత్తి చేశారు. ఈశిక్షణ తరగతులలో ఎన్నికల శిక్షణా నోడల్ అధికారులు రాజ్‌కుమార్, వెంకయ్య, మాస్టర్ ట్రైనర్ తరాల పరమేష్ పాల్గొన్నారు.

# తుంగతుర్తి ఎమ్మెల్యేగా గాదరి హ్యాట్రిక్ విజయం ఖాయం

### డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు

*తుంగతుర్తి, నవంబర్ 18 ప్రభాతవార్త:*

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయమని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనం తరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి బిఆర్ఎస్ మెనిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. మండలంతో పాటు మన గ్రామం మరింత అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ అబ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలను అందుతాయని వివరించి



బిఆర్ఎస్ మెనిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు అందించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మామిడి వెంకన్న, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మల్లేపాక రాములు, ఉపసర్పంచ్ పరమేష్, గుడిపాటి వీరయ్యతో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలు

**నాగార్జునసాగర్, నవంబర్ 18, ప్రభాతవార్త:**నందికొండ మున్సిపాలిటీలోని 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైవీర్‌రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన నందికొండ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మసీదురాము, బిఆర్ఎస్ నాయకులు బత్తుల గోవిందు, దాసరి హనుమంతు పున్న వెంకటేశ్వర్లు గడ్డ మీద రవి, పి.ఆనంద్‌పాల్, మసీదు మధు, కొరడాల రామాంజనేయులు, తమ్మిశెట్టి నరసింహారావులు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల నాగరాజు, రాంబాబు, ఊర శ్రీను, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## ఎంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే

*దేవరకొండ,18నవంబర్,ప్రభాతవార్త:*



స్థానిక యంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండలో శనివారం ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు ఉపాధి అవకాశాలకోసం కృషి చేస్తూ ఉన్నత విలువలను పెంపొందించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామరాజు, డా. ఎస్. శారదాదేవి, డా.కె.పృథ్వి, జి.లింగారెడ్డి, జి.కోటయ్య, డా. యం. ప్రభాకర్, డా. ఎం మకట్‌లాల్, డా. కె.రేణుక, ఎస్‌కె అరిఫా, ఏ.శ్రీను,శగ శీమ,సురేష్, నర్మదా, గీత, సాయి కృష్ణ, శ్రీరాములు, కల్పన, లింగయ్య, నిరంజన్ ,వెంకన్న, జగతి,సాయి,తదితర అధ్యాపక ,అధ్యాపకేతర బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త :

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని,ఎమ్మెల్యేగా తనకు ఒకసారి అవకాశం ఇస్తే ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.బుగ్గారం మండలంలో గంగాపూర్ గ్రామంతో పాటు ఇతర గ్రామాల్లో ఓడిపోయానని,అయినప్పటికీ నిరంతరం ప్రజల వెంటనే ఉన్నానని,ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేశానని అన్నారు.దళిత సంక్షేమం కోసం దళితబంధు అందిస్తున్నామని భారాస ప్రభుత్వం ఒకవైపు చెప్తుండగా ధర్మపురి నియోజకవర్గంలో అనర్హులైన బారాసా ప్రజా ప్రతినిధులను దళితబంధు కోసం ఎంపిక చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.ప్రజల సంక్షేమం కోసం నిరంతరం



కృషి చేస్తానని,ప్రజలందరూ ఆశీర్వదించి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.ఇట్టి ప్రచార కార్యక్రమంలో గ్రామంలో అధిక సంఖ్య హాజరుకాగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని వారిని లక్ష్మణ్‌కుమార్ కోరారు.

# గడగడపకు కాంగ్రెస్ ప్రచారం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని వెంగళాయిపేట గ్రామంలో శనివారం మండల కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్ అధ్వర్యంలో అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు మద్దతుగా గడగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒరుగల శ్రీనివాస్, పూసాల తిరుపతి, కడారి తిరుపతి, బండారి శ్రీనివాస్, తోట మల్లేశం, కట్ల సత్తయ్య, మురళి, చెట్ల కిషన్, కట్ల శ్రీనివాస్, కుంచె రాజేంధర్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలుగా సింగసాని విజయలక్ష్మీ


పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని సుద్దపల్లి గ్రామ ఎంపిటిసీ సింగసాని విజయలక్ష్మిని కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలుగా నియమిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి రెడ్డి శనివారం ఉత్తర్యులు జారీ చేశారు. ఈ సందర్భంగా సింగసాని విజయలక్ష్మి స్వామి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్, సర్పంచ్ తాటిపర్తి శోభరాణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని నంచర్ల గ్రామానికి చెందిన పురం భూలక్ష్మి కూతురు పేద యువతి వివాహానికి శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో దాతలు ఆర్థిక సహాయం అందించారు. యువతి వివాహం చేసేందుకు ఆర్థిక స్థోమత లేదని ట్రస్ట్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లటంతో దాతల సహాయంతో వివాహ ఖర్చులకు రూ.46 వేయిలు, పుస్తెలు మెట్టెలు, వివాహానికి కావలసిన సరుకులు శనివారం యువతి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు పెంట శ్రీనివాస్, చేపూరి మల్లేష్ గౌడ్, కమలశ్రీ, సత్యనారయణ రావు, చేపూరి సంతోష్ గౌడ్, చింతపండు విఠల్ ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ జూలపల్లి మండల అధ్యక్షులు సంకేండ్ల లక్ష్మి నరసయ్య,శివపల్లెలోని చింతకుంట విజయరమణారావు నివాసంలో బిఆర్ఎస్ పార్టీలో ఇమడలేక కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు విజ య రమణారావు అన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనది

మోతె, నవంబర్ 18, ప్రభాతవార్త




ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ కామేశ్వరి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాక్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థులకు ఓటు యొక్క విలువను వివరించారు. ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనందర్ కిషోర్, రామారావు, అంజద్‌ఖాన్, విజయలక్ష్మి, శైలజ, శోభ తదితరులు పాల్గొన్నారు. .

# యాదాద్రిలో కార్తీకమాస విశేష పూజలతో భక్తుల కోలాహాలం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం కావడంతో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి సమీపంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ కొండపైన స్వామివారి ఆలయ మాడవీధుల్లో ఏర్పాటు చేసినటువంటి కార్తీక దీపాలు వెలిగిస్తూ కొండ కింద గల సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో పెద్ద సంఖ్యలో సత్యనారాయణ స్వామివారి వ్రతాలలో పాల్గొన్నారు. భక్తులు ఈ క్రమంలో ఆలయానికి భక్తుల రద్దీ పెరుగుతుండడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కవలవకుండా త్వరగా స్వామివారి దర్శనం చేసుకునే విధంగా రూ.150 ప్రత్యేక దర్శనం క్యూ లైన్ ఇప్పటివరకు కొండపైన గల బస్సు వే దగ్గర నుండి ఉండేది శనివారం నుండి యాదాద్రి దేవస్థానం వారు భక్తుల సౌకర్యార్థం ఈ క్యూలైన్‌ని బాలాలయం సమీపంలో గల పాత్ర ప్రోటోకాల్ ఆఫీస్ వద్ద నుంచి నేరుగా స్వామివారి ఆలయానికి చేరుకునే విధంగా భక్తులకు కొంత సౌకర్యవంతంగా ఉండే విధంగా క్యూలైన్ మార్చడం జరిగింది. ఇదేవిధంగా కొండపైన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చిన్న చిన్న మార్పులు చేర్పులతో భక్తుల సౌకర్యార్థం యాదాద్రి దేవస్థానం వారు కార్తీకమాస ఏర్పాట్లు చేస్తున్నారు.

# ధర్మపురి వార్త

# బిజెపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాంగ్రెస్లో చేరిక

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామానికి చెందిన బిజెపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు అమరగొండ గంగయ్య బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామరాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లో చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు గెలుపుకు కృషి చేయాలని కోరారు. శుక్రవారం బిజెపి అభ్యర్థి దుగ్యాల ప్రదీప్‌రావు ఎలిగేడులో నిర్వహించిన ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న గంగయ్య ఒక్క రోజులోనే పార్టీ మారడం ఆసక్తిగా మారింది. ఈ కార్యక్రమంలో సర్పంచి సింగిరెడ్డి ఎల్ల వ్వ,ం-ాజేశ్వర్‌రెడ్డి,ఎలిగేడు ఉపసర్పంచ్ కె.వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు మామిడాల రమేష్,అమ్ముల శ్రీనివాస్ పాటు పలువురు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఉపాధ్యాయులు చదువుల్లో బలహీనంగా ఉన్న విద్యార్థులపై దృష్టి పెట్టాలని స్టేట్ అబ్జర్వర్ ఉషారాణి అన్నారు. శనివారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎలిగేడు,సుల్తానాబాద్,జూలపల్లి,ధర్మారం మండలాల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు.ఆరు 9వ తరగతి వరకు ప్రవేశపెట్టిన ఉన్నతి కార్యక్రమంలో వెనుకబడిన విద్యార్థుల పట్ల తీసుకోవాల్సి న ప్రత్యేక శ్రద్ధపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ డాక్టర్ పిఎం షేక్ నోడల్ అధికారి నరేంద్ర చారి,సుల్తాన్‌పూర్ ప్రధానోపాధ్యాయుడు దేవేందర్‌రావు,సిఆర్పిలు లక్ష్మీనారాయణ,యూసఫ్ శ్వేతలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బారాసా నాయకుడు

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మండలం రాజారాం గ్రామానికి చెందిన బారాసా నాయకుడు రంగు అశోక్ శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరారు.సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ అతనికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు.కాంగ్రెస్ గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానని అశోక్ అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్,వేముల రాజేష్,కుంట సుధాకర్,కస్తూరి శ్రీనివాస్,జక్కు రవీంధర్,గడ్డం భాస్కర్‌రెడ్డి,ఆశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల సమస్యలు పరిష్కారం

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్

మంథని రూరల్ - ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంథని మండలంలోని ఆరెంద, మల్లారం, వెంకటాపూర్ గ్రామాలకు చెందిన కాళేశ్వరం ప్రాజెక్టు భూనిర్వాసితుల సమస్యలు ముంపు సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం అవుతాయని మండల కాంగ్రెస్అధ్యక్షుడు అయిలి ప్రసాద్ అన్నారు. శనివారం మంథని మండలం ఆరెంద, మల్లారం, వెంకటాపూర్ గ్రామాల్లో ఎంపిపి కొండ శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, మండల వైస్ ఎంపిపి స్వరూప్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అధ్వర్యంలో రూపొందించిన మ్యానిఫెస్టో ద్వార అన్ని వర్గాల వారికి పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుద్వార ముంపుకు గురయ్యే రైతులకు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అండగా ఉండి వారికి న్యాయం చేస్తారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మంథని మండలంలోని రైతులు ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల వారు పూర్తిస్థాయిలో నష్టపోతున్నను వారికి ప్రభుత్వం ఇంతవరకు నష్టపరిహారం చెల్లించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యను ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరిష్కరిస్తాడని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పొయిన వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అదేవిదంగా మ్యానిఫెస్టోలో చెప్పినవన్ని తప్పకుండా అమలు చేయటం జరుగుతుందన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, మాజీ ఎంపిటిసి కుడుదుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, మంథని కౌన్సిలర్ పెంద్రు రమసురేష్‌రెడ్డి, ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నవేన సదానందం, పోతారం సర్పంచ్ జాగరి సదానందం, ఎంపిటిసిలు పెండ్లి చైతన్య ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జనగామ రత్నదీప నర్సింగరావు, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, ఊట్ల అనిల్‌రెడ్డి, జోడు రమేష్, కాంగ్రెస్ నాయకులు ఆజీంఖాన్, పోలు శివ, కొమ్మిడి నరేష్, పురుషోత్తంరెడ్డి, అయేషా ఫాతిమా, కూర విజయ, మూల సరోజన, మార్వాక నిహారికతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మన భవిష్యత్తు బాగుపడాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలి

## మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

మంథని - ప్రభాతవార్త



మంథని ప్రాంత ప్రజల భవిష్యత్తు బాగుపడాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి పుట్ట మధును ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. శనివారం మంథని మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ బిఆర్ఎస్ మ్యానిఫెస్టోను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యేగా ఉన్న నాలుగు సంవత్సరాల్లో పుట్ట మదు చేసిన అభివృద్ధి పనులను ప్రజలు చూడాలన్నారు. 40ఏండ్లు కాని అభివృద్ధి కేవలం నాలుగు సంత్సరాల్లో జరిగిందన్నారు. మంథని ప్రాంతానికి పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వార చేసిన సేవలను ఆమె గుర్తు చేశారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వచ్చి ఓట్లు అడుగుతున్నారని అలాంటి వారికి తగిన విధంగా గుణపాఠం చెప్పాలన్నారు. ఓట్ల కోసం గ్యారెంటీ లేని పథకాలను ప్రజలకు చెపుతున్నారని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే కర్నాటక తరహాలో గోసపడుతామన్నారు. గతంలో ఓట్లు వేసి గెలిపించిన ఎమ్మెల్యే ఏం అభివృద్ధి చేశాడో ప్రజలు వివరించాలన్నారు. మన భవిష్యత్తు కోసం మన బిడ్డల భవిష్యత్తు కోసం బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి పుట్ట మధును గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, పట్టణ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు బుద్దార్థి రాణి, కౌన్సిలర్లు నక్క నాగేంద్ర శంకర్, వికె రవి, కుర్ర లింగయ్యతో పాటు బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఆదరించి ఆశీర్వదిస్తే సేవకుడిలా పనిచేస్తా

## బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గం ప్రజలు తనను ఆదరించి ఆశీర్వదిస్తే ఒక సేవకుడిలా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీవారు అబద్దాలతో అధికారం కోసం ఆరాటపడుతున్నారని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. శనివారం మంథని నియోజకవర్గంలోని మహాముత్తారం మండలం నిమ్మగూడెం, యత్నారం, సింగంపల్లి, రెడ్డిపల్లి, స్థంభంపల్లి పికె, రేగులగూడెం, జిల్లపల్లె, మాదారం, వజినెపల్లి, స్థంభంపల్లి పిపి, ములుగుపల్లి, పోచారం, ఊట్లపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నాయకత్వంలో మహాముత్తారం మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశామన్నారు. గతంలోని ప్రభుత్వాలు మారుమూల గ్రామాల అభివృద్దిని మరిచిపోయిందన్నారు. తాను నాలుగేళ్లలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఏం చేయని వ్యక్తి మళ్లీ ఓట్ల సమయంలో అబద్దాలతో ముందుకు వస్తున్నాడని ఆయన అన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో 411పేజీలతో పుస్తకాన్ని పంచుతూ ప్రజలను మోసం




చేయటానికి చూస్తున్నారని వారిని ఎవరూ నమ్మేస్థితిలో లేరన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోను అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్నారు. ఒక వైపు ప్రభుత్వ పథకాలతో పాటు తాను స్వంతగా కొన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కాటారం మండల కేంద్రంగా ఏడాదికోకసారి పేదింటి ఆడ బిడ్డలకు సామూహిక వివాహాలు చేయించటంతో పాటు హైదరాబాద్‌లో ఉన్నత చదువులు చదువుకునే వారికి ఉచిత హస్టల్ వసతి ఏర్పాటు చేస్తామని తెలిపారు. తాను ఇచ్చిన మాటలకు కట్టుబడి పనిచేస్తానని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# మంథని వార్త

# మంథని పట్టణ బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శిగా ఎంఎస్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శిగా మందల సత్యనారాయణరెడ్డిని నియమిస్తూ బిఆర్ఎస్ అభ్యర్థి నియోజకవర్గం ఇంఛార్జీ పుట్ట మధు నియామాక ఉత్తర్వులు అందించారు. శనివారం రాజగృహాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పుట్ట మదు ఉత్తర్వులను అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని మరింత వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సందీప్‌రావు, ఇల్లెందుల రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత కార్యక్రమాలను విజయవంతం చేయండి

## బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా మంథని నియోజకవర్గంలో ఆదివారం పర్యటించనున్న ఎమ్మెల్సీ కవిత కార్యక్రమాలను నియోజకవర్గం ప్రజలు విజయవంతం చేయాలని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు కోరారు. మంథని నియోజకవర్గంలోని కాటారం మండల కేంద్రంలోని సోర్ట్స్ కాంప్లెక్సు స్టేడియంలో మద్యాహ్నం 1గంటకు అదేవిధంగా రామగిరి మండలం సెంటనరికాలనీ లోని వాణి స్కూల్ గ్రౌండ్‌లో సాయంత్రం 4గంటలకు ఏర్పాటు చేసే బహిరంగ సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు

## మంథని డివిజన్ మున్నూరు కాపు అధ్యక్షుడు పార్వతి కిరణ్

మంథని - ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన వెంటనే మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటుకు కృషిచేస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపర్చినందుకు మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు మంథని డివిజన్ మున్నూరు కాపు సంఘం అద్యక్షుడు పార్వతి కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల మంథనిలో మున్నూకారు సంఘం ఆధ్వర్యంలో మ్యాని ఫెస్టో కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు మున్నూరు కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇచ్చిన నేపథ్యంలో తమ వినతిని పరిగణంలోకి తీసుకుని టిపిసిసి ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్పటం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆయన శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తగా వచ్చిన బ్యాలెట్ యూనిట్‌లను జాగ్రత్తగా భద్రపర్చాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 18, ప్రభాతవార్త :** సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల నిర్వహణకు అదనపు బ్యాలెట్ యూనిట్లు అవసరం ఉండడంతో ఎన్నికల సంఘం కొత్తగా 384 బ్యాలెట్లను కేటాయించిందని వీటిని జాగ్రత్తగా భద్రపర్చాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శనివారం బ్యాలెట్ యూనిట్‌లు జిల్లాకు చేరుకున్నాయి. జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్ పర్యవేక్షణలో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సర్దాపూర్ వ్యవసాయ గోదాంలో అధికారులు అన్ని బ్యాలెట్ యూనిట్‌లను స్కానింగ్ చేసి భద్ర పరిచారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. కొత్తగా జిల్లాకు వచ్చిన బ్యాలెట్ యూనిట్లను ఈ నెల 20,21వ తేదిన ఫస్ట్ లెవెల్ చెకప్ నిర్వహించి ర్యాండమైజేషన్, మాక్ టెస్టింగ్ పూర్తి చేసి సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు కేటాయించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ రెహమాన్, సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీంలున్నారు.

# శివాలయంలో పోటెత్తిన భక్తులు



**ధర్మపురి,ప్రభాతవార్త :** కార్తీక మాసం శనివారం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకోవడంతో ఆలయమంతా భక్తులతో నిండిపోయింది. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి చేరుకున్న భక్తులు గోదావరి స్నానం ఆచరించి,క్యూలైన్ల ద్వారా లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంతో పాటు అనుబంధ దేవాలయాలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

# సింగరేణికి అండగా కేసీఆర్ ఉంటారు

- వారసులకు ఉద్యోగాలు కల్పించింది తెలంగాణ ప్రభుత్వం
- రామగుండంలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం
- రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి
- పాల్గొన్న టిబిజికెఎస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్య



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ నిర్వహణకు, కార్మికుల కుటుంబాలకు అన్ని విధాల సహాయ, సహకారాలను అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నారని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి బిఆర్ఎస్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలనే దృఢ సంకల్పంతో ఉన్నారని, రామగుండం నియోజక వర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. శనివారం ఆర్జీ 1 పరిధిలోని 2వ బొగ్గు గని వద్ద కార్మికులను కలుసుకొని మాట్లాడారు. బిఆర్ఎస్‌ను గెలిపించాలని, రామగుండంలోని ప్రజలందరూ కూడా ఒకతాటిపై ఉన్నారని, కార్మికులు కూడా బిఆర్ఎస్ గెలుపులో భాగస్వామ్యులు కావాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ పార్టీని దెబ్బతీసేందుకు ప్రతి పక్ష పార్టీలు కుట్రలకు తెర లేపుతున్నారని అన్నారు. సింగరేణి యాజమాన్యం ఎన్నికల కోడ్ ఆఫ్ కాంటాక్ట్ పేరిట కార్మికులను కలవకుండా చేయడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటి వరకు ఈ ప్రాంతంలోని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిలబడి కొట్లాడి పోరాటం చేశామని అన్నారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తూ కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారని అన్నారు. గతంలో కార్మిక హక్కులను కాలరాసిన జాతీయ సంఘాలను, జాతీయ పార్టీలను ప్రశ్నిస్తూ బుద్ది చెబుతున్నటువంటి ఈ తరుణంలో కార్మికులను చైతన్యం చేయడం కోసం... కార్మికులను కలవడం కోసం వస్తే... ఇటువంటి నియమ, నిబంధనలు పెట్టడం అనేది నిజంగా దారుణమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమంలో జైల్లో పెట్టిన కేసులు పెట్టినా కూడా మేము ఉద్యమాన్ని ఆపలేదని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంఒల కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక ఉంటుందని అన్నారు. ఈ రాష్ట్రం కోసం పోరాటం చేసిన కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని, కార్మికుల్లో కూడా నమ్మకం, ఆత్మ విశ్వాసం పెంపొందుతుందని అన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణం కెసిఆర్‌తోనే సాధ్యమని అన్నారు. ఈ ప్రాంతంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరగాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అఖండ మెజారిటీతో రామగుండం నియోజక వర్గంలో గులాబీ జెండా ఎగురవేయాలనికార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, గంగ్ర దామోదర్ రావు, జావిద్ పాషా, కనకం శ్యాంసన్, మండల రమేష్, మాదాసు రామ్మూర్తి తదితరులున్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** కాల్వశ్రీరాంపూర్, పెగడపల్లి, గంగారం గ్రామాలలోని ఉన్నత పాఠశాలల్లో నిర్వహించే పోలింగ్ కేంద్రాలను శనివారం రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గదులను పరిశీలించి మరుగుదొడ్లు తాగునీటి సౌకర్యం పలు సౌకర్యాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ జరిగే సమయంలో ఎన్నికల నియమావళి అనుసరించి సదుపాయాలు సరిగా ఉండాలి అన్నారు. వారి వెంట సిఐ జగదీష్,తహసీల్దార్ జహేద్ పాషా,ఎస్సై శ్రీనివాస్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం సభావేదిక పరిశీలించిన సిపి అభిషేక్ మహంతి



**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ యం డి లో గల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 20 వ తేదీన జరిగే సిఎం సభ ఏర్పాట్లను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి, రూరల్ ఏసీపీ తాండ్ర కర్ణాకర్ రావు తో కలిసి శనివారం పరిశీలించారు. హెలిప్యాడ్, సభావేదికభారికేడ్ల ఏర్పాట్లను పరిశీలించారు. సిఎం సభకు ఏలాంటి అవాంతరాలు ఏర్పడకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని స్థానిక సీఐ ఇంద్రసేనారెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎస్సై ప్రమోద్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంను బొందలగడ్డగా చేసిన బిఆర్ఎస్ పార్టీ

- కుర్చీ వేసుకొని కూర్చుంటానన్న కెసిఆర్ ఎక్కడ ?
- సింగరేణి కార్మికులకు కనీసం రక్షిత మంచినీరు కూడా ఇవ్వరా ?
- వన్ ఇంక్లయిన్ గని ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్
- పాల్గొన్న ఐఎన్‌టియుసి, ఎఐటియుసి నాయకులు జనక్ ప్రసాద్, కె.స్వామి




**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండంలో సింగరేణి కాలరీస్ సంస్థలో ఓపెన్ కాస్టు గనులతో మొత్తం బొందలగడ్డగా బిఆర్ఎస్ పార్టీ తయారు చేసిందని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆరోపించారు. సింగరేణి కార్మికుల దీవెన యాత్రలో భాగంగా శనివారం నాడు జిడికె 1వ ఇంక్లయిన్ గనిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరయ్యారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షాల సిపిఐ అనుబంధ ఎఐటియుసి కార్యదర్శి కె.స్వామి, ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి బి.జనక్ ప్రసాద్ పాల్గొని కార్మికులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ కుర్చీ వేసుకొని ఓసిపిని ఆపుతానన కెసిఆర్ ఓసిపి 5 ప్రారంభించి బొందలగడ్డగా చేశారని ఆయన ఆరోపించారు. సింగరేణి కార్మిక కుటుంబాలకు రక్షిత మంచినీటిని సరఫరా చేయించడంలో కూడా బిఆర్ఎస్ పార్టీ విఫలమైందని ఆయన అన్నారు. రామగుండం ప్రాతానికి ఏమి అభివృద్ధి చేశారని కెసిఆర్ గోదావరిఖనికి వస్తున్నారని ప్రశ్నించారు. ఓసిపి కాకుండా కాంగ్రెస్ పార్టీ అనేక పోరాటాలు చేయడం జరిగిందని, పోలీసులను అధికార పార్టీ అడ్డు పెట్టుకొని ఓసిపిని ప్రారంభించారని అన్నారు. సింగరేణి కార్మిక కుటుంబాలకు రక్షిత మంచినీరు సరఫరా చేయిస్తామని, కార్మికులకు అండగా ఉంటానని అన్నారు. నాయకులు గుమ్మడి కుమారస్వామి, నరసింహ రెడ్డి, ఆరెల్లి పోషం, మాధన మహేష్, వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ఐఎన్‌టియుసి నాయకులు, ఎఐటియుసి నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా సాగిన కబడ్డీ అంతర్ కళాశాల టోర్నమెంట్

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** కబడ్డి(మహిళలు) అంతర్ కళాశాలల టోర్నమెంట్, సెలెక్షన్స్ శనివారం శాతవాహన యూనివర్సిటి క్రీడా మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభ సమావేశంకు ఉపకులపతి సంకశాల మల్లేశ్ ముఖ్యఅతిధిగా హాజరై, గ్రామీణ ప్రాంత క్రీడ అయిన కబడ్డీ తెలంగాణలో చాలా ప్రాధాన్యమైన క్రీడాగా పేర్కొన్నారు. గెలుపు, ఓటములను స్ఫూర్తిగా తీసుకొని ఇందులో సెలెక్ట్ అయిన క్రీడాకారులను సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీకి పంపి శాతవాహన యునివర్సిటీ పేరును నెలబెట్టాలన్నారు. దాదాపు 12 టీముల నుండి 150 మంది వివిధ డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతులను సమీక్షించచుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస మౌళిక వసతులను కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీఓలతో పోలింగ్ కేంద్రాలలోని ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సమీక్షించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. పోలింగ్ రోజున జిల్లాలోని 1338 పోలింగ్ కేంద్రాలలో ర్యాంపులు, విద్యుత్ మొదలగు మౌళిక వసతులు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాలలో రాజకీయ పార్టీలకు చెందిన రంగులు వాడకుండ జాగ్రత్తపడాలని, పోల్ చిట్టిల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో పంచాయతీ సెక్రటరీలు, వ్యవసాయ శాఖ ఎఓల సహకారంతో ప్రతి ఓటరుకు పోల్ చిట్టిలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించడంతో పాటు పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ఎలక్షన్ కోడ్ ముగిసే వరకు అధికారులు, సిబ్బంది ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పవన్ కుమార్, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

